కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ-2

VISALAANDHRA, VIJAYAWADA-4. Phone 376 * * * Regd No. H-203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 246] విజయవాడ * 23-11-1964 సోమవారం [4 పేజీలు 8 పై.

ప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ మహాసభ సమాప్తి

పోరాటాలకు కార్మిక సంస్థల సన్నాహం

న్యూఢిల్లీ, నవంబరు 21

బ్యాంకులు జాతీయకరణ, జీవనవ్యయంతోపాటు కరువుభత్యం పెంపుదల, బోనస్ సూత్రాన్ని క్రమబద్ధం చేయటం రక్షణచట్టంక్రింద అరెస్టయినవారి విడుదల- తదితర డిమాండ్ల సాధనకోసం కార్యాచరణకు పూనుకొనేందుకు వీలుగా కార్యక్రమాన్ని రూపొందించుకోవలసిందని ట్రేడ్‌యూనియన్ల జాతీయ కార్యాచరణ కమిటి తనతో సహకరిస్తున్న వస్తున్న కార్మిక సంఘాలన్నింటికి విజ్ఞప్తి చేసింది

కార్యదరణ కమిటిలో ఎ ఐ టి.యు సి, హెచ్ యమ్.ఎస్. మహాగుజరాత్ జనతా కరిచన్. మరికొన్ని కార్మిక సమాఖ్యల ప్రతినిధులు వున్నారు. జార్జిఫెర్నాండిజ్ ఈ కమిటీకి కన్వీనర్.

కార్యదరణ కమిటీ ఆమోదించిన ఈతీర్మానాన్ని పెర్నాండిజ్ ఈ రోజుపత్రికలవారికి వివరించారు.

బోనస్ కమిషన్ సిఫారసులను నవరించాలనే ప్రభుత్వ ప్రతిపాదననువ్యతిరేకిస్తూ పార్లమెంటు సభ్యులకు కార్యాదరణ కమిటీ పంపిన మెమోరాండాన్ని కూడా ఆయన పత్రికలకు విడుదల చేశారు.

101 మందితో సమితి ఎన్నిక; కంట్రోల్ కమిషన్ నియామకం

అజమ్‌నగర్, నవంబరు 22

గత 5 రోజులుగా జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ మహాసభ నేటి మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర సమితి సభ్యుల్ని, కంట్రోలుకమిషన్ సభ్యుల్ని ఎన్నుకోవడంతో జయప్రదంగా ముగిసింది

101 మంది కౌన్సిల్ సభ్యులలో 97 గురిని మహాసభలో ఎన్నుకున్నారు మిగతా నల్గురిని తర్వాత కౌన్సిల్‌కోఆప్ చేసుకుంటుంది.

కంట్రోలు కమిషన్ సభ్యులుగా శ్రీయుతులు బద్దం ఎల్లారెడ్డి, స్వర్ణ వేమయ్య, పైళ్ళశ్వరరెడ్డి బదుకల్లు నరాకిపన్, సర్వదేవభట్ల రామనాథంలను మహాసభ ఎన్నుకుంది.

కార్యవర్గం, కార్యదర్శివర్గం, ప్రధాన కార్యదర్శి ఎన్నిక ఈరోజు సాయంత్రం కౌన్సిల్ సమావేశంలో జరుగుతుంది.

మహాసభకు మొత్తం ప్రతినిధులు, పరిశీలకులు కలిసి 679 మంది హాజరయ్యారు వీరిలో ప్రతినిధుల సంఖ్య 576.

రాష్ట్రసమితి ప్రధాన కార్యదర్శి సమర్పించిన పార్టీరాజకీయ నిర్మాణనివేదికపైన గత రాత్రితో చర్చముగిసింది నేడుదయం కౌన్సిల్ సభ్యుల ఎన్నిక, కంట్రోలు కమిషన్ నియామకం పూర్తయ్యింది.

డాంగే ప్రసంగం

జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపైనా, పార్టీ ముసాయిదా కార్యక్రమంపైనా, ఇటీవల సోవియట్ నాయకత్వంలో వచ్చిన మార్పుల గురించి, కేరళ రాజకీయ పరిస్థితిని గురించి. సుమారు 2 గంటలపాటు పార్టీ చైర్మన్ శ్రీ డాంగే నేడుదయం మహాసభలో ప్రసంగించారు

అణ్వస్త్రాలకు ప్రతిగా ప్రజాభిప్రాయ సమీకరణ

మహిళా న్యాయవాదుల సభలో ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ నవంబరు 22

అణ్వస్త్రాలకూ ఆయుధ పోటీకి వ్యతిరేకంగా ప్రపంచ ప్రజాభిప్రాయ సమీకరణకు న్యాయవాదులు కృషిచేయాలని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న యిక్కడ ప్రారంభమైన అంతర్జాతీయ మహిళా న్యాయవాదుల సమావేశ్య 13 వ వార్షిక సభలో ఉద్బోధించారు ఆసియా రాజ్యమైన చైనాగూడా ఐదుకు పూనుకోవడం చాలా మనస్తాపం కల్గించే విషయమని ఆయన అన్నారు.

ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతగానో పురోగమించింది, తద్వారా మన మెంతో నాగరికులమైనాం. అయినా ప్రపంచంలో యేవో మూలల, ప్రచ్ఛన్నయుద్ధమో, ప్రత్యక్ష యుద్ధమో వుండనే వుంటున్నది అణ్వస్త్ర పరీక్ష జరపడంద్వారా చైనా యీ పరిస్థితిని మరింత అధ్వాన్నం చేసింది అని ఆయన అన్నారు

భారతదేశం శతాబ్దాలుగా దట్టబద్ధ పరిపాలన అనే సూత్రానికి కట్టుబడివుంది, సత్యానిదీ ధర్మానిదే అంతిమవిజయం అనే విశ్వాసం మన దేశంలో అనాదిగా వస్తున్నది, అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ గజేంద్రగడ్కర్ తమ ప్రసంగంలో చెప్పారు.

కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ పి. శ్రీనివాస్ స్వాగతోపన్యాసం చేశారు.

స్నానాలకు బంగారు తొట్టి!

టోకియో నవంబరు 22

ఇక్కడకు సమీపంలో గల ఇజోద్వీప కల్పంలోని సోకుబు రేకుబు తొడిగిన "పునబాదా హోటల్"లో జంకమాడడానికి బంగారు తొట్టెను చేయిస్తున్నారు. ఈ తొట్టి విలువ దాదాపు రు 20 లక్షలు

ఆ తొట్టిలో రెండు నిముషాలపాటు స్నానం చేయడానికి రు 15/- ఖరీదు చెల్లించుకోవాలి. దానినొకసారి కళ్లార చూడాలంటే, రూపాయిన్నర ముడుపు యిచ్చుకోవాలి

ఎగరాలి, ఎగరాలి
మన ఎర్రజెండా!

మూడు లోకాలలో
మూడు కాలాల
నినదించు నిజమెరుపు
నిండు మనసెరుపు

శ్రమ ఎరుపు, క్షమ ఎరుపు
శాంతి సుఖ మెరుపు
పాటుబడువారి
పోరాటాలు ఎరుపు

ఎర్రజెండా నాది
ఈ భూమి నాది
నిండుహృదయం నాది
స్నేహితము నాది

పొడవబోయే పొద్దు
పాలబుగ్గల ముద్దు
కొంచువచ్చు మరో
ప్రపంచమ్ము నాది



ప్రదేశ్ కమ్యూనిస్టు మహాసభ సందర్భంలో శ్రీ రాజేశ్వరరావు ఎర్రజెండాను ఎగురవేసిన దృశ్యం

పిడివాదులు విచ్ఛిత్తికి పూనుకున్నా, కమ్యూనిస్టుపార్టీ పెంపుదల

ప్రదేశ్ మహాసభే దీనికి నిదర్శనమని రాజకీయ నిర్మాణ నివేదికలో కార్యదర్శి ఉద్ఘాటన

అజమ్‌నగర్, నవంబరు 22

పిడివాదులు కమ్యూనిస్టుపార్టీని విచ్ఛిన్నం చేయటానికి ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, పార్టీ నూతన జవసత్వాలు సంతరించుకొని పెంపొందుతూ వుందనీ, అందుకు ఈ మహాసభే తిరుగులేని నిదర్శనమనీ ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రాజేశ్వరరెడ్డి నిన్న మహాసభలో ప్రవేశపెట్టిన రాజకీయ నిర్మాణ నివేదికలో ఉద్ఘాటించారు

పార్టీకి ఆంధ్ర ప్రజలలోగల పలుకుబడికి అనుగుణంగా పార్టీ సభ్యత్వాన్ని పెంపొందించుకోవడం అవసరమన్నారు.

పోటీపార్టీపట కమ్యూనిస్టుపార్టీ రాజకీయ వైఖరిని అవలంబించి, ప్రతి సమస్యపైన దానితో సిద్ధాంత సమరం సాగిస్తుందని ఆయన తన నివేదికలో పేర్కొన్నారు

పిడివాదులు కమ్యూనిస్టు పార్టీని విచ్ఛిన్నం చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కమ్యూనిస్టుపార్టీ పెంపొందుకూనే ఉన్నదని నూతన జవసత్వాలను సంతరించనేనుకొని ముందుకు పోతున్నదని, అందుకు ఈ మహాసభ తిరుగులేని నిదర్శనమని శ్రీ రాజేశ్వరరెడ్డి ఆ నివేదికలో వివరించారు

శ్రీ రాజేశ్వరరెడ్డి ప్రవేశపెట్టిన రాజకీయ నిర్మాణ నివేదికలో 1960 లో రాజమండ్రిలో జరిగిన ప్రదేశ్ మహాసభనుండి నేటివరకుపార్టీ కార్యకలాపాలను సమీక్షించారు

పార్టీ చరిత్రలో ఈ నాలుగు సంవత్సరాల కాలం ఎంతో ముఖ్యమైనది 1962 జనరల్ ఎన్నికలూ, అధిక పన్నుల వ్యతిరేక పోరాటం చైనా దురాక్రమణ 1963-64 మధ్యకాలంలో ప్రజాపోరాటాలు, తీవ్రరూపంలో సాగిన పార్టీఅంతరంగిక పోరాటం, పార్టీలో చీలికవంటి అతి తీవ్ర స్వభావం కలిగిన సమస్యలన్నీ ఈ నాలుగేళ్ళలోనే వచ్చి పడ్డాయని శ్రీ రాజేశ్వర్ పేర్కొన్నారు.

1955 లో ఆంధ్రలోను 1957 లో తెలంగాణాలోనుజరిగిన జనరల్ఎన్నికలలో అవలంబించినఎత్తుగడలనుమనంజాగ్రత్తగాసమీక్షించుకొని ఆ ఎన్నికలలో పొందిన అనుభవాలు, నేర్చిన గుణపాఠాలను గ్రహించి ఆ ప్రాతిపదికపై సరియైన ఎత్తుగడలను రూపొందించుకొన్నాము అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షంగా ముందుకు రాగలిగాము.

1962 లో అధిక పన్నులకు వ్యతిరేకంగా బ్రహ్మాండమైన ఆందోళనాద్యమానికి మనం సన్నాహాలు పూర్తి జేసుకొని ప్రభుత్వ దుష్ట చిర్యకు వ్యతిరేకంగా సత్యాగ్రహం ప్రారంభింద బోతున్న తరుణంలో సరిగ్గా అదే సమయాన చైనా దురాక్రమణ వచ్చి పడింది, దానితో ఆ సత్యాగ్రహోద్యమాన్ని వాయిదా వేయవలసి వచ్చింది.

చైనా దురాక్రమణ మనకు మహా చెడ్డ పేరుతెచ్చిపెట్టింది కమ్యూనిస్టు వ్యతిరేక అభివృద్ధి నిరోధకశక్తులకు అది వరప్రసాదంలాగా వచ్చిపడింది ఈ అగ్ని పరీక్షను మనం జయప్రదంగా తట్టుకొన్నాము ప్రజలలో మనకుగల బలాన్ని నిలుపుకోగలిగాము. నవంబరులో పార్టీ జాతీయ సమితి ఆమోదించినతీర్మానంలో సరియైన విధానాన్ని మనం రూపొందించుకొన్నందుననే ఇది సాధ్యమైంది.

చైనావారు వెనకడుగు వేశారు కేంద్ర ప్రభుత్వం 1963 బడ్జెట్‌లో ప్రారంభించిన పన్నులదాడి, ధరల పెరుగుదలతో ప్రజలు సహనంకోల్పోయి. అసంతృప్తితో అట్టుడికి పోతున్నారు కాని, చైనా దుస్సాహసం వల్ల ఉప్పతిల్లిన దుష్టప్రభావం సంచివారు యింకా పూర్తిగా కోలుకోలేదు. అంచేత మనం మహావిజ్ఞానన ఉద్యమాన్ని, పార్లమెంటుకు మహాయాత్రకార్యక్రమాన్ని చేపట్టాము ప్రజలు తమ అసంతృప్తిని వ్యక్తం చేయడానికి తగిన రూపం మనం ఎంచుకొన్నాము. ఈ ఉద్యమం మనం ఆశించిన దానికంటె మిన్నగా జయప్రదమైంది మన రాష్ట్రంలో 12 లక్షల వంతకాలు పేకరించాము మన రాష్ట్రంనుంచి 1000 మంది ఢిల్లీవెళ్లి, మహాయాత్రలో పాల్గొన్నారు. ఈ ఉద్యమం పలితంగా, అంతకు ముందు ప్రజల్లో వుంటూ వచ్చిన నిరుత్సాహం తొలగిపోయింది, వారిలో ఉత్సాహం బాగా పుంజుకొన్నది. నిజానికి ఇదొక ప్రధానమైన మలుపుగా మనం పేర్కొనవచ్చు

రైతు సత్యాగ్రహం

అటు తరువాత మనం అధిక పన్నులకు

(మిగతా 8 వ పేజీలో)

అబ్దుల్లా అనుచరుల దుండగాలు సహించేదిలేదని శ్రీ సాదిక్ హెచ్చరిక

బాడీపూర్ (కాశ్మీర్) నవంబరు 21

కాశ్మీర్‌లో గుండాయిజాన్ని, రౌడీ చర్యలను ప్రోత్సహించేందుకు అబ్దుల్లాను అనుసరిస్తున్న పైలెటైట్ ప్రచార వాదులు తలపెడ్తున్న చర్యలను కాశ్మీర్ ప్రధాని శ్రీ జి.యం సాదిక్ నిన్న తీవ్రంగా నిరసించారు 'న్యాయమైన దక్షబద్ధమైన రాజకీయ కార్యకలాపాలకు రాష్ట్రంలో పూర్తి అవకాశంవుంది అయితే కాంతిభద్రతలను భంగపరిచే చర్యలనుమాత్రం అనుమతి దకాలం అని ఆయన అన్నారు.

శ్రీ సాదిక్ నేడు యిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగించే ముందు ఆయన పురవీధులో పూరేగింపాడు కొద్దిమంది వ్యక్తులు పూరేగింపుకు అడ్డంవచ్చి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలిచ్చారు జాతీయ మహాసభ వాలంటీర్లు వారిని అడ్డగించి తరిమి వేశారు.

సాదిక్ ప్రభుత్వాన్ని బలపరుస్తూ సభలో క్రోతలు పదే పదే నినాదాలు చేశారు,

'రాజకీయ ప్రత్యర్థులకైతే నచ్చజెప్పే ఉండుకు మనం ఓర్మితో ప్రయత్నిస్తాం అంతే తప్ప గుండా చర్యలను మాత్రం సహించం." అని ఆయన అన్నారు

బారాముల జిల్లాలో 5 రోజులపాటు జరిగిన పాదిక్ పర్యటన ముగిసిన సందర్భంలో యీ సభ జరిగింది. ఆయన అనంతనాగ్ జిల్లాలో పర్యటనకు బయలుదేరుతున్నారు.

నిన్న జరిగిన ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనల సందర్భంలో జరిగిన అల్లరులను పురస్కరించుకొని నేడు ప్రభుత్వం 32 మందిని అరెస్టు చేసింది.

నిన్న నేలయందంతో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనల సందర్భంలో ప్రభుత్వ ఇస్కులపైన, ప్రవేటు వాహనాలపైన రాళ్ళు దువ్వారు.

స్థానిక సంస్థల ప్రతినిధుల నిరశన దీక్ష

కేరళలో ఆహార ఆందోళన

కొట్టాయం (కేరళ) నవంబరు 21

పైకోమ తాలూకా కేంద్రంలో 43 వ్యక్తులు నేడు ప్రభుత్వ ఆహార విధానానికివ్యతిరేకంగా నిరాహారవ్రతంప్రారంభించారు వీరంతావివిధ గ్రామ పంచాయతీల, మున్సిపాల్టీల అధ్యక్షులు, వీరిమేడు తాలూకా ఆఫీసుముందు పికెటింగ్ ప్రారంభించిన మరో 43వ జట్టును బలప్రయోగంచేసి పోలీసులు తరిమి వేశారు.

కాలికట్

ముస్లింలీగ్, జనసంఘం, కమ్యూనిస్టు పార్టీ పోటీపార్టీలకు చెందిన 11 మంది నేడు యిక్కడ నిరాహారదీక్ష ప్రారంభించారు.

పోరాటాలకు కార్మిక సంస్థల సన్నాహం

దేశ స్వాతంత్ర్యానికై పోరాడిన ప్రముఖ నాయకుల్లో ఒకరు

శ్రీ డాంగేకు సన్మానపత్రం సమర్పిస్తూ గుంటూరు మున్సిపల్ కౌన్సిల్ ప్రశంస

గుంటూరు నవంబరు 22

'మాతృదేశం కీర్తి చంద్రికలను దేశ దేశాలలో ప్రతిఫలింపజేస్తున్న సమకాలీన ప్రముఖ రాజకీయవేత్త స్వతంత్రయోధుడూ' అంటూ భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ ఎస్ ఏ డాంగేను గుంటూరు పట్టణ మున్సిపాలిటీవారు సమర్పించిన సన్మానపత్రంలో ప్రస్తుతించారు.



గుంటూరు మున్సిపాలిటీ తరపున నిన్న శ్రీ డాంగేకు పౌరసన్మానం జరిగింది.

"యువావస్థనుండే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినవారు. 14 సంవత్సరాలపాటు జైలు జీవిత క్లేశాలను అనుభవించారు. చరిత్ర ప్రసిద్ధమైన కాన్పూర్, మీరట్ కుట్ర కేసుల్లో నిందితులైన సుప్రసిద్ధులో మీరు ఒకరు, ఆ కేసులో నిందితులైన మీకోసం, మీ సహచరుల దిపై న్యాయకోసం పూజ్య మహాత్మా గాంధి, పండిట్ నెహ్రూ దేశమంతటా సంచారంచేసి ఆందోళన గావించారు. మన మాతృదేశ కీర్తిచంద్రికలను దేశదేశాలకు వ్యాపింపజేస్తున్న ప్రముఖ దేశీయ రాజకీయవేత్తలలో మీరు ఒకరు.

"మీరు రాజకీయవేత్తలు మాత్రమేగాక మంచిరచయితగూడా. సంస్కృతంలోనూ, ప్రాచీన సాహిత్యంలోనూ మీకున్న ప్రజ్ఞావిశేషంద్వారా బాలా గ్రంథాలు రచించారు అని ఆ సన్మాన పత్రంలో వుంది.

శ్రీ డాంగే సమాధానం

భారత దేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం మన పట్టణాలు ఆరోగ్యం, పారిశుద్ధ్యం, గృహవసతి రహదారీ సౌకర్యాలు ఏవిధంగా వెనుకబడి ఉన్నాయో అదేవిధంగా ఈ నాటికి ఇంకా వెనుకబడే ఉన్నాయనీ, ఇందుకు మన మున్సిపాలిటీల ఆర్థిక వనరులు లోటుగా ఉండటమే కారణమనీ, పౌర సౌకర్యాలకోసం ఇంకా ఎక్కువ ఖర్చుపెట్టాలంటే ఈ సామాజిక వ్యవస్థలో మార్పులు అనివార్యమనీ శ్రీ డాంగే కౌన్సిల్ సమర్పించిన పౌర సన్మానానికి సమాధానం చెబుతూ అన్నారు

మున్సిపల్ కార్యాలయ భవనంలో జరిగిన ఈ సమావేశానికి వివిధ పక్షాల ప్రముఖులు హాజరయ్యారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ సందర్భంలో శ్రీ డాంగే నేటి సాయంత్రం ఇక్కడకు వచ్చారు.

మున్సిపల్ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్ అంకమ్మగారు సన్మాన పత్రాన్ని సమర్పించారు.

శ్రీ డాంగే తమ ప్రసంగంలో బ్రిటిష్ పరిపాలనలో మనపట్టణాల అభివృద్ధి, సౌకర్యాలు విధంగా నిర్లక్ష్యం చేయబడింది వివరించారు.

నేటికి మన ఆర్థిక పరిస్థితులు దక్కుబడక ఈ దుస్థితి కొనసాగుతున్నదనీ, పట్టణాలు క్రిక్కిరిసి, రోడ్లలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయనీ, రోడ్లను వెడల్పు చేయాలంటే వ్యక్తిగత ఆస్తివిధానం అడ్డు వస్తున్నదనీ, అట్టి అడ్డంకులులేని సోషలిస్టు వ్యవస్థలో పౌర సౌకర్యాలను పూర్తిగా కల్గించగల్గుతున్నారనీ అన్నారు.

మున్సిపాలిటీలలో కంట్రాక్టు పద్ధతి వలన ఎంతో దుర్వ్యయం జరుగుతుందనీ, ఇది నివారించాలనీ అన్నారు

శ్రీ తిరుపతయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

హోం మంత్రి నందా భువనేశ్వర్ ఆగమనం

భువనేశ్వర్, నవంబరు 22

ఒరిస్సా పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి కేంద్ర హోం మంత్రి నందా ఢిల్లీనుండి నేడు భువనేశ్వర్ చేరుకున్నారు

రాష్ట్ర ముఖ్యమంత్రి బిజేన్‌మిశ్రా మరికొందరు కోరికపై ఆయనిక్కడకు వచ్చారు

మొదట అనుకున్న కార్యక్రమం ప్రకారం నందా సోమవారం సాయంత్రానికి ఢిల్లీ చేరుకోవలసింది కాని ఆయన మంగళవారం ఉదయం ఢిల్లీ వెళ్ళటానికి నిర్ణయించుకున్నారు.

నందాతో కరణ్‌సింగ్ భేటీ

న్యూఢిల్లీ, నవంబరు 21

కాశ్మీర్‌నుండి నిన్న సాయంత్రం యిక్కడకు వచ్చిన డా॥ కరణ్‌సింగ్ కేంద్ర హోం శాఖామంత్రి శ్రీ జి. యల్. నందాను నేటి ఉదయం కల్సుకున్నారు.

కాశ్మీర్‌లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులనుగురించి డా॥ కరణ్‌సింగ్ నందాతో చర్చించినట్లు తెలుస్తున్నది.

దక్షిణాది రాష్ట్రాల మధ్య ఐక్యత

శ్రీ సంజీవరెడ్డి కొత్త నినాదం

హైద్రాబాద్, మద్రాసులలో ఎక్కడ కేంద్ర పరిశ్రమలు నెలకొల్పినా, అదేమీ ముఖ్యాంశం కాదటు!

న్యూఢిల్లీ, నవంబరు 22

దేశంనొదాగ్యవంతం కావాలనే ప్రయోజనం దృష్ట్యా దక్షిణాది రాష్ట్రాల మధ్య ఐక్యతనూ, సహకారాన్ని సంరక్షించుకోవటంతోపాటు పెంపొందించుకోవాల్సిన అవసరం కలదని కేంద్ర ఉక్కు గనుల శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ అన్నారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం 68 వ జన్మదినోత్సవ సందర్భంలో దక్షిణ భారతీయ సంస్కృతి సంఘం ఆధ్వర్యాన ఏర్పాటయిన ఒక సభలో ఆయన మాట్లాడుతూ శ్రీయుతులు కామరాజ్, భక్తవత్సలం, సుబ్రమణ్యం లాంటి నాయకుల కృషి పరిణామంగా ఆంధ్ర మద్రాసు రాష్ట్రాల పరిహద్దు సమస్యలాంటి చిక్కు సమస్యలు తేలిగ్గా పరిష్కారమయ్యాయన్నారు

కేంద్ర ప్రభుత్వం నిర్మించే ఒక పరిశ్రమ హైద్రాబాదులో నిర్మించినా, లేక మద్రాసులో నిర్మించినా అది ప్రధానమయిన విషయం ఏమీ కాదనిఆయన అన్నాడు.ఇప్పుడు కావలసిందల్లా దక్షిణాది రాష్ట్రాల మధ్య ఐక్యత అని ఆయన చెప్పారు.

ఉత్తరప్రదేశ్ నగరాలలో రేషనింగ్ ప్రతిపాదన లేదట

లక్నో నవంబరు 21

ప్రస్తుతానికి ఉత్తరప్రదేశ్‌లోని ఏనగరంలోనూ ప్రభుత్వం పూర్తిగా రేషనింగ్‌ను ప్రవేశపెట్టే ప్రతిపాదనలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ అన్నారు.

ఆహార సమస్యమీదనే నా మనస్సంతా లగ్నమయివుంది. ఈ విషయంలో ఏమి చేయాలో అని ప్రభుత్వం ఆలోచిస్తున్నది అని ఆవిడ అన్నారు.

రోజురోజుకు విస్తరించే విద్యార్థుల పోరాటం

ఎ.వి.ఎన్. కళాశాలలోకూడా సమ్మె ప్రారంభం

విజయవాడ, నవంబరు 21

ఆంధ్ర విశ్వ విద్యాలయ అనుబంధ కళాశాలల విద్యార్థులు చేస్తున్న నిరవధిక సమ్మె అప్రతిహతంగా, విజయవంతంగా కొనసాగుతున్నది. గత రెండు రోజులుగా విశాఖపట్టణంలో మిసెస్ ఎ వి యన్. కళాశాలలో సమ్మె సాగుతున్నది కళాశాలాధికారులు సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు అయినా సమస్యలు పరిష్కారమయ్యేవరకు సమ్మెను సాగించాలనే దీక్ష విద్యార్థుల్లో ద్యోతకమౌతున్నది నేటి రాత్రి వివిధ కళాశాలల ప్రతినిధులు ముందు కార్యక్రమాన్ని రూపొందించుకో గలందులకు సమావేశమౌతున్నారని తెలుస్తున్నది

నేడు అరవరోజున వివిధ విద్యాకేంద్రాలలో సమ్మె విజయవంతంగా కొనసాగుతున్నది. గుంటూరులోని ఎ సి కళాశాల అధికారులు సమ్మెను భగ్నంచేసేందుకు ఎన్ని ప్రయత్నాలు కావించినప్పటికీ సమ్మె విజయవంతంగా కొనసాగుతున్నది. ప్రభుత్వ శ్రీల కళాశాలలో విద్యార్థినులు సమస్యల తీవ్రతను గురించి తోటి విద్యార్థినులలో ప్రచారంచేస్తూ సమ్మెను జయప్రదం చేస్తున్నారు. హిందూ కళాశాలలో నూటికి నూరుపాళ్ళు సమ్మె జరుగుతున్నది.

భీమవరం కళాశాలలో విద్యార్థులకు 'హెచ్చరిక'చేస్తూ ప్రిన్సిపాలు కరపత్రాలను పంచినప్పటికీ విద్యార్థు లందరూ సమ్మెలో పాల్గొన్నారు. ప్రిన్సిపాలు వేసిన కరపత్రానికి సమాధానంగా సమ్మెనిర్వాహకులు కరపత్రాన్ని విడుదల చేశారు

విడుదలైన కళాశాలల్లో ప్రిన్సిపాలే సమ్మెను భగ్నం చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు కావిస్తున్నట్లు యాక్షన్ కమిటీ ప్రతినిధి తెల్పారు సమ్మెను భగ్నం చేసేంధుకు తోడ్పడవలసినదిగా అధ్యాపకులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తున్నది. ఏదిఏమైనాసరే విద్యార్థి సమస్యలు పరిష్కరింపబడే వరకు సమ్మె కొనసాగిందాలనే దీక్షను విద్యార్థులు కల్గివున్నారు.

గుడివాడ కళాశాలలో విద్యార్థులు సమ్మె చేస్తున్న సందర్భంలో కళాశాలకమిటీకే చెందిన ఒక వ్యక్తి ఒక విద్యార్థినిని తీసికొని కళాశాల ఆవరణలోనికి ప్రవేశించటానికి ప్రయత్నించాడని తెలుస్తున్నది. సమ్మె నిర్వాహకులు విద్యార్థి సమస్యలను వివరిస్తూ సమ్మెలో పాల్గొనవలసినదిగా అభ్యర్థించారని. ఆ విద్యార్థిని కళాశాలకు పోవాలని పట్టుపట్టడంతో విద్యార్థులు పికెటింగ్‌చేశారని, పికెటింగ్ చేస్తున్న విద్యార్థులలో ఒకరిని కళాశాల

(మిగతా 8 వ పేజీలో)



విశాలాంధ్ర

శల్య సారథ్యం

చట్టబద్ధ రేషనింగ్‌ను ప్రవేశపెట్టడంపట్ల ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి విముఖత చూపించారు. హైద్రాబాద్ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ ఆయన చట్టబద్ధ రేషనింగు వల్ల "చిక్కులు" ఏర్పడతాయని అన్నారు. ఆహార ధాన్యాల ప్రమాణం దెబ్బతినగలదని అంటూ ఈ సందర్భంలో "స్వేచ్ఛా వాణిజ్యాన్ని ప్రశంసించారు "స్వేచ్ఛా" వాణిజ్యం వల్లవినియోగదారునిపై "స్వేచ్ఛా" వ్యాపారి ఆధారపడకూడదట.

తిమ్మారెడ్డిగారినుండి ఇంతకన్నా ఆశించడం వ్యర్థమే కాగలదు. స్వతంత్రపార్టీ సాన్నిహిత్యపు పొదవాసనలు, భూస్వాములపొత్తు ఆయన "ప్రవచనాల"లో ప్రతిబింబించుతూనే ఉంటాయి.

ఆహారసమస్యపై ముఖ్యమంత్రుల సమావేశాలు జరపడం, అక్కడ కొన్ని నిర్ణయాలు చేయడం, పాలకవర్గ పార్టీ వారికి ఆమోదముద్ర వేయడం. ఆ సమావేశాల నిర్ణయాలను ఢిల్లీనుండి రాష్ట్ర రాజధానులకు వచ్చీరావడంతోనే ధాన్యపు చేయకుండా ప్రకటనలు ప్రసంగాలు చేయడం మామూలైపోయింది.

ఇటీవలనే ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశ పూర్తి నిర్ణయాలను ప్రకటించకపోయినా, కలకత్తాలో చట్టబద్ధ రేషనింగు వల్ల యిచ్చే "చిక్కులు" ఏర్పడతాయని అన్నారు ఆహార ధాన్యాల ప్రమాణం దెబ్బతినగలదని అంటూ ఈ సందర్భంలో "స్వేచ్ఛా వాణిజ్యాన్ని ప్రశంసించారు "స్వేచ్ఛా" వాణిజ్యం వల్లవినియోగదారునిపై "స్వేచ్ఛా" వ్యాపారి ఆధారపడకూడదట.

తిమ్మారెడ్డిగారినుండి ఇంతకన్నా ఆశించడం వ్యర్థమే కాగలదు. స్వతంత్రపార్టీ సాన్నిహిత్యపు పొదవాసనలు, భూస్వాములపొత్తు ఆయన "ప్రవచనాల"లో ప్రతిబింబించుతూనే ఉంటాయి.

ఆహారసమస్యపై ముఖ్యమంత్రుల సమావేశాలు జరపడం, అక్కడ కొన్ని నిర్ణయాలు చేయడం, పాలకవర్గ పార్టీ వారికి ఆమోదముద్ర వేయడం. ఆ సమావేశాల నిర్ణయాలను ఢిల్లీనుండి రాష్ట్ర రాజధానులకు వచ్చీరావడంతోనే ధాన్యపు చేయకుండా ప్రకటనలు ప్రసంగాలు చేయడం మామూలైపోయింది.

ఇటీవలనే ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశ పూర్తి నిర్ణయాలను ప్రకటించకపోయినా, కలకత్తాలో చట్టబద్ధ రేషనింగు వల్ల "చిక్కులు" ఏర్పడతాయని అన్నారు ఆహార ధాన్యాల ప్రమాణం దెబ్బతినగలదని అంటూ ఈ సందర్భంలో "స్వేచ్ఛా"

కేరళలో ప్రతిపక్షాల ఐక్యతకు అవరోధం

హైదరాబాద్‌లో శ్రీ డాంగే వివరణ

హైదరాబాద్, నవంబరు 21

కేరళలో ప్రతిపక్షాల మధ్య ఎన్నికల కార్యక్రమంపై యింకా అంగీకారం కుదరలేదని భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఏ. డాంగే నేడిక్కడ పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ పేర్కొన్నారు.

కార్యక్రమంపై అంగీకారం కుదిరినట్లు, పోలీసు, సీట్ల సంపర్కం సమస్య మాత్రమే ప్రధానమైన అవరోధంగా వున్నట్లు పోటీపార్టీ నాయకులు శ్రీ ఇ. యం. ఎస్. నంబూద్రిపాడ్ చేసిన ప్రకటన గురించి ప్రశ్నించగా శ్రీ డాంగే ఇలా సమాధానమిచ్చారు:

ముస్లింలీగ్‌తో పొత్తు కలిసే విషయంలో ఇప్పటికీ భేదాభిప్రాయాలు వున్నాయి. ముస్లింలీగ్‌తో చేతులు కలపడానికి తాము సిద్ధపడినమాట నిజంకాదని పోటీపార్టీవారు అంటున్నారు. అయితే ముస్లింలీగ్ తోడ్పాటుపొందే ఇండిపెండెంటో ముస్లిం అభ్యర్థులను తాము బలపర్చదలచినట్లు పోటీ పార్టీ వారు ప్రకటిస్తున్నారు. ముస్లింలీగుకు చెందిన అభ్యర్థి ముస్లింలీగ్ తరఫున పోటీ చేసినా, లేక ఇండిపెండెంటో అభ్యర్థిగా పోటీ చేసినా ముస్లింలీగ్ అభ్యర్థిగా పుంటూడేగాని మరొకటికాదు. కేరళలో ఈపద్ధతినే బయలుదేరిన పోటీ కాంగ్రెసువాదులుకూడా ముస్లింలీగ్‌తో ఐక్యసంపర్కమునకు సహకరిస్తూనే వున్నారు. పోటీ కాంగ్రెసువారితో చేతులు కలపడానికి ముస్లింలీగ్ సైతం విముఖంగా వున్నట్లు కన్పించదని శ్రీ డాంగే అన్నారు.

కేరళలో ప్రతిపక్షాల ఐక్యసంపర్కమునకు ఏర్పడ గలదన్న అభిప్రాయం ఇప్పటికీ తనకు కలదని శ్రీ డాంగే ప్రకటించారు.

అలా ఏర్పడే ఐక్యసంపర్కమునకు విజయావకాశాలను గురించి ప్రశ్నించగా, ఆ సంగతి ఇప్పుడప్పుడేచెప్పడం సాధ్యంకాదని శ్రీ డాంగే అన్నారు.

డిసెంబరు 15వ తేదీన మాస్కోలో జరగబోయే ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభ సన్నాహక సంఘ సమావేశం వాయిదా పడిందా అని విలేకరులు ప్రశ్నించగా, అలాంటి వార్త మానసమేదీ ఇప్పటికు తనకుచేరలేదని డాంగే సమాధానమిచ్చారు.

పోనీ, ఆ సమావేశం వాయిదా పడగల అవకాశం ఉన్నట్టు మీకు భావిస్తున్నారా అని విలేకరులు తిరిగి ప్రశ్నించగా, ఇటీవల మాస్కో వెళ్ళిన చైనా ప్రధాని చౌ-ఎన్-లై కనుక సన్నాహక సంఘ సమావేశాన్ని వాయిదా వేయాలని కోరివున్న పక్షంలో వారికోర్కెను మన్నించడానికి సోదర పార్టీలు విముఖతచూపే అవకాశమున్నదని తాను భావిస్తున్నట్లు శ్రీ డాంగే జవాబు చెప్పారు.

బొంబాయిలో డిసెంబరులో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభలో, మాస్కోలో జరిగే సన్నాహక సంఘ సమావేశానికి సంబంధించి ప్రతిపక్ష వర్గం విషయం నిర్ణయించబడుతుందనికూడా అయిన వెల్లడించాడు.

తమ పార్టీని మాత్రమే గుర్తించి మాస్కో సమావేశానికి తమకే ఆహ్వానం పంపాలంటూ పోటీ పార్టీవారు సోవియట్ పార్టీకి పెట్టుకొన్న దరఖాస్తును గురించి విలేకరులు శ్రీ డాంగే దృష్టికి తీసుకురాగా అయిన నవ్వుతూ "మాది కేమిటి. సోవియట్ పార్టీకి దరఖాస్తులు పెట్టుకొనే స్వేచ్ఛ, లేఖలు రాసుకొనే స్వాతంత్ర్యం ఎవరికైనా వుంటుంది. అంత మాత్రం చేత అర్హత దక్కుతుందా పడదుగదా" అని సమాధానమిచ్చారు.

హైదరాబాద్‌కు డాంగే ఆగమనం

హైదరాబాద్, నవంబరు 21

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ పదవ మహాసభలో పాల్గొనడానికి భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఏ. డాంగే నేటి ఉదయం ఢిల్లీ నుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తరఫున శ్రీ బోయ్యపల్లి సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు తరఫున శ్రీ పార్థసారథి, హైదరాబాద్ విద్యార్థి యూనియన్ తరఫున జుమారి కల్పనగార్లు విమానాశ్రయంలో శ్రీ డాంగేకు స్వాగతమిచ్చారు.

శ్రీ డాంగే విజయవాడమీదుగా గుంటూరు బయలుదేరి వెళ్ళారు.

విశాలాంధ్ర కార్యాలయంలో శ్రీ డాంగే

విజయవాడ, నవంబరు 21

భారత కమ్యూనిస్టు పార్టీ వైస్ చైర్మన్ శ్రీ ఎస్. ఏ. డాంగే ఈ రోజు గుంటూరు వెళ్తూ విశాలాంధ్ర పత్రికా కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలోని వివిధ విభాగాలనూ, ప్రెస్సు నూ, ప్రచురణాసంస్థనూ చూచి, నిర్వాహకులతో, కార్మికులతోను ఉత్సాహంగా మాట్లాడి సంస్థ వ్యవహారాలనూ, పనివారి స్థితిగతులనూ తెలుసుకున్నారు.

అనంతరం శ్రీ డాంగే గుంటూరు బయలుదేరి వెళ్ళారు.

శ్రీ చంద్రారెడ్డి ముద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియామకం

ముద్రాసు, నవంబరు 21

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా వున్నున్న శ్రీ సి. చంద్రారెడ్డిని ముద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ ఎస్. రామచంద్రఅయ్యర్ స్థానంలో నియమించారు.

23 వ తేదీన తంగ్రారెడ్డి తన బాధ్యతలను స్వీకరిస్తారు.

భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభ

డిసెంబరు 13 న ప్రారంభం; ప్రతినిధులకు సూచన

బొంబాయి, నవంబరు 22

బొంబాయిలో జరుగనున్న మహాసభకు హాజరయ్యే ప్రతినిధులు, ప్రేక్షకులు మహాసభ తేదీల మార్పుతో బాటు, యీ క్రింది సూచనలు గూడా గమనించాలని పార్టీమహాసభ ఆహ్వానసంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

1. మహాసభడిసెంబరు13వతేదీన ప్రారంభమౌతుంది 23 వ తేదీనకూడా కొనసాగుతుంది. అందుకని ప్రతినిధులు ప్రేక్షకులు అంతా, 12 వ తేదీ సాయంత్రానికి ఎట్టి పరిస్థితిలోనూ 13 వ తేదీ ఉదయం మిందటంతా బొంబాయి చేరుకోవాలి.

2. సెంట్రల్ రైల్వే, వెస్ట్రన్ రైల్వే లైన్లపై తప్ప రైళ్లన్నీ దాదర్ స్టేషన్ పైగానే వెళ్తాయి. అందుకని కామ్రేడ్స్ అంతా దాదర్ స్టేషన్‌లోనే దిగాలి. అక్కడ మహాసభ వాలంటీర్లుంటారు.

3. మహాసభ పురందర్ స్టేడియంలో జరుగుతుంది. ఈ ప్రదేశం అంబేద్కర్ రోడ్డు ప్రక్కనే దాదర్, పరేల్ మధ్యవుంది.

4. ప్రతినిధులకు, ప్రేక్షకులకు నివాస వసతి, భోజన వసతి, స్టేడియం సమీపంలోని భవనాల్లోనే యేర్పాటు చేయబడింది.

5. బొంబాయి పార్టీ సమితి ఆహ్వాన సంఘం కార్యాలయం మహాసభ స్థలానికి ½ మైలు దూరంలోవున్న పరేల్ నాకా (జంక్షన్) లో యేర్పాటు చేయబడినది. కార్యాలయం అడ్రెస్:

బొంబాయి కౌన్సిల్, భారత కమ్యూనిస్టుపార్టీ, 23 దాల్వీబిల్డింగ్స్ డాక్టర్ అంబేద్కర్ రోడ్, పరేల్ బొంబాయి-12. ఫోన్. నెం 61608

మహాసభ జరిగేరోజుల్లో ఆహ్వాన సంఘ కార్యాలయం మరొకటి స్టేడియం ప్రాంతంలో యేర్పాటు చేయబడుతుంది.

6. ఉత్తర ప్రత్యుత్తరాలు యీ క్రింది అడ్రెస్‌పై కూడా జరపవచ్చు.

మహారాష్ట్ర స్టేట్ కౌన్సిల్, భారత కమ్యూనిస్టుపార్టీ, రాజ్‌కమల్, సర్దార్ పటేల్‌రోడ్, బొంబాయి-4

టెలిఫోన్, నెం. 41144.

7. తంతివార్తలు:-

"మరాఠిముగ్ (కా. క్ష) బొంబాయి-4

8. తిరుగు ప్రయాణ టికెట్లు కావలసిన వారు ఆ ఎక్కడం విధిగానవంబరు 30 వ తేదీలోగానే ఆహ్వాన సంఘానికి తెలియ జేయాలి. ఇందుకు తప్పుకూడా ముందుగానే సంపాలి.

మహాసభ తెలుగు ప్రజా జనంలో పెద్ద సంఖ్యలో వుండే ప్రతినిధులకూ ప్రేక్షకులకూమాత్రమే టికెట్లు, బెర్తులు రిజర్వు చేయించడం సాధ్యంకాదు. క్రిస్మస్ ప్రయాణీకుల ఒత్తిడి చాలా హెచ్చుగా వుంటుంది.

బొంబాయినుండి ఢిల్లీకి, పాట్నాకు, నాగపూరు మీదుగా కలకత్తాకు, నిజామాబాద్, మద్రాసులకు పూర్తి బోగీలనే బుక్ చేయడానికి ఆహ్వాన సంఘం ప్రయత్నించుతుంది. తత్యోర్పాటు 15 రోజుల ముందుగానేచేసుకోవలసి వుంటుంది. తిరుగుప్రయాణం టిక్కెట్లు సొమ్ము శ్రీ యస్. జి. దేశాయి పేర మహారాష్ట్ర పార్టీ సమితి అడ్రెసుకు పంపాలి.

9. ప్రత్యేక పైదళ్ళ పనుపాయాణ కావలసిన కామ్రేడ్స్ ఆ విషయం ముందుగానే ఆహ్వాన సంఘానికి తెలియజేయాలి. మహాసభ జరిగే రోజుల్లో బొంబాయిలో పెద్ద బందోబస్తు వుండదు, అంటూ తేలికలను ఉన్నిదుస్తులు వెంట తెచ్చుకోవడం మంచిది. వైద్యసలహా పైన తప్ప దోమతెరల అవసరం లేదు.

10. జాతీయసమితి సమావేశానికి హాజరయ్యేందుకు సుందరయ్య తప్ప సమితి సభ్యులు, వారు ఏ ఏ బందర్లో దిగేది ఆహ్వాన సంఘానికి తెలియజేయాలి. లేదా సరాసరి పరేల్‌లోని బొంబాయి సమితి కార్యాలయానికి చేరుకోవాలి.

11. పార్టీ కాంగ్రెసు ఆహ్వానసంఘం ఆఫీసు వేళల్లో పేర్లు యివి:

అధ్యక్షులు: శ్రీ జి. అధికారి.

ఉపాధ్యక్షులు: 1. శ్రీ యస్. జి. సర్దేశాయి; 2. శ్రీ పి. టి. పైద్య కార్యదర్శి శ్రీ యస్. జి. పాట్కర్, కోశాధికారి: శ్రీ ఎ. ఎస్. ఆర్. దాతి.

మహారాష్ట్ర శాసనసభలో వాకౌట్

నాగపూర్, నవంబరు 20

ముస్లిముల్లో బహుభార్యత్వాన్ని నిషేధించేటూ ఒక ఇండిపెండెంట్ సభ్యుడు ప్రవేశపెట్టిన బిల్లును దర్శించదలియకుండా ప్రభుత్వపక్షం అర్ధుపడినందుకు మహారాష్ట్ర శాసనసభలోని ప్రతిపక్ష సభ్యులు నేడు వాకౌట్ చేశారు. ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ నాతల్యే ప్రతిపాదించిన బిల్లు మొదటి పఠనం దశలోవుండగా ఆహారాల దిప్యూటీమంత్రి శ్రీ పై. జె. మెహితా లేచి బిల్లుపై తర్కను నిరవధికంగా వాయిదా వేయాలని ఒక తీర్మానం పెట్టారు.

ప్రతిపక్ష సభ్యుడు ప్రవేశపెట్టిన బిల్లుకో ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించుతున్నదని అన్నారు. అయినా ఈ బిల్లును రాష్ట్ర శాసనసభ ఆమోదించినా, దాని నిమిత్తం జరగవలసిన కేంద్రమోదని అన్నారు. అంతేగాక ఒక రాష్ట్రం బిల్లుచేసిన ప్రయోజనం వుండదని చెప్పారు. అందువల్ల ఈ విషయాన్ని కేంద్రానికే వదిలివేయటం మంచిదని చెప్పారు.

మంత్రి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించారు. అయినా దానిని మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. ప్రభుత్వం ప్రదర్శించిన పైవరికి నిరసనగా ప్రతిపక్ష సభ్యులు సభనుండి వెళ్ళిపోయారు.

పార్లమెంటు సభ్యులు చనిపోతే సభ

వాయిదాకు నిబంధన

న్యూఢిల్లీ, నవంబరు 21

ఇకనుండి పార్లమెంటు సభ్యులు చనిపోతే ఆయన మంత్రి అయినా కాకపోయిన మిగతా సభ్యులు దహన సంస్కార కార్యక్రమాలలో పాల్గొనేందుకు వీలుగా లోక్‌సభ వాయిదా వేయబడుతుంది

అంటే పార్లమెంటు సమావేశం జరుగుతున్న రోజులలో గనుక సభ్యులుగానీ, మంత్రిగానీ చనిపోయినా సభ వాయిదా వేయడం జరగదు

సభా వ్యవహారాల సలహాసంఘం సూచన మేరకు లోక్‌సభ నేడీర్ణయాన్ని తీసుకున్నది

ఒక సభ్యుడు మృతి చెందినపుడు ఆయన ఏవిధమైనకి చెందితే అవిధానాయకునితోపాటు మిగతా గ్రూపుల నాయకులు కూడా మాట్లాడటానికి తమ విచారాన్ని వ్యక్తం చేయడానికి వీలు కల్గించవలసి తుందన్నారు.

ఒరిస్సాలో మేజిస్ట్రేట్లకు ప్రత్యేకాధికారాలు

దొంగవర్తకుల శిక్షించేందుకు

ఖరగపూర్, నవంబరు 21

అత్యవసర వస్తువుల అర్థికనెన్నను దిక్కరించిన వ్యాపారులను అక్కడి కక్కడే విచారించి శిక్షించడానికి ఒరిస్సా ప్రభుత్వం జిల్లా మేజిస్ట్రేటులకు, సబ్ డివిజన్లలోని మేజిస్ట్రేట్లందరికి ప్రత్యేక అధికారాలను దఖలుపరిచిందని నే దిక్కడ అధికారయంత్రం ప్రకటించారు.

ఈ కేసుల విచారణకు అయా ప్రాంతాలలోని జిల్లాన్యాయమూర్తులను, సెషన్సు న్యాయమూర్తులను గూడ ప్రత్యేక న్యాయాధికారులుగా నియమించింది.

కార్యదర్శి నివేదిక

[1 వ పేజీ తరువాయి]

వ్యతిరేకంగా రైతు సత్యాగ్రహోద్యమం ప్రారంభించాము. సత్యాగ్రహోద్యమానికి నిర్మాణరీత్యా పార్టీ సర్వసన్నద్ధమై లేదన్న సత్యమహసిన అతివాద కామ్రేడ్స్ ఈ ఉద్యమాన్ని వ్యతిరేకించాడు. దానినివాయిదా వేయాలన్నారు. అధికసమ్మేళనం కార్యక్రమం అవసరమే ప్రారంభమైనందున, ఉద్యమాన్ని ఆపుకొన్నప్రకారం ప్రారంభించాలని మనం పట్టుబట్టాము ఉద్యమం ప్రారంభించాము. మళ్ళీ మన అంచనాలకుమించి ఉద్యమం విజయవంతమైంది. 140 కేంద్రాలలో లక్ష 40 వేల మంది సత్యాగ్రహంలో పాల్గొన్నారు. సత్యాగ్రహం మమ్మరంగా సాగిన రోజులలో నిత్యం 7 వేలు మొదలుకొని పదివేలమంది వరకు సత్యాగ్రహంలో పాల్గొన్నారు ఆ సత్యాగ్రహానికి ప్రజాదరణ అంతగా లభించింది.

కాని, ఈ మహాసమీకరణకు తగిన విధంగా ప్రభుత్వంనుంచి పొందవలసిన సౌకర్యాలు పొందలేక పోయామని చెప్పక తప్పదు. ఈ సత్యాగ్రహ కాలంలో పోటీపార్టీ నాయకులు అవలంబించిన వైఖరే ఇందుకు కారణం.

అధిక ధరలకు వ్యతిరేకంగాను, అధిక వేతనాలకోసం అదే సమయంలో కార్మిక సంఘాలు కూడా తమ జాతీయ ఆందోళన ఉద్యమాన్ని ప్రారంభించాయి. కార్మిక సంఘాలు నిరాహారదీక్షలు, ప్రదర్శనలు జరిపాయి

వీటన్నిటి పర్యవసానంగా పోటీ పార్టీవారు పార్టీని చీల్చి నప్పటికీ, మనం, పార్టీ బలాన్ని కాపాడ గలిగాము. పార్టీ యొక్క కార్యోద్యమాలు పెరుగ వృద్ధిచెందింది. పొగిపోరలే ఉత్సాహంతోను. ఆత్మ విశ్వాసంతోను మన మీనాడు ఈ మహాసభను ఇంత మనంగా జరుపుకొంటున్నామంటే ఇదంతా పైన పేర్కొన్నదాని పర్యవసానంతప్ప మరొకటి కాదు.

ఈ పోరాటాలలో పార్టీ ప్రజలలోకి మరింతగా చొచ్చుకు పోగల్గిందని శ్రీ రాజశేఖరరెడ్డి వివరించాడు.

పార్టీలో చీలిక

పార్టీలోవచ్చిన చీలికను గురించి, ఆయన వస్తూపిస్తూ, పార్టీ చరిత్రలో ఇదొక కొత్త అనుభవమన్నారు. ఇంతకు పూర్వం చాలా కాలంగా, అనేక ముఖ్య సమస్యలపై పార్టీ నాయకత్వ సంస్థలలో అభిప్రాయ భేదాలు తీవ్రమైనవాగ్వివాదాలుసాగక పోలేదు. అయితే ఈ చీలికవల్ల పైనుంచి క్రిందవరకు పార్టీ రెండుగా బద్దలైంది. పార్టీని చీల్చాలని పిడివాదులువాలాకాలంక్రిందటనిర్ణయించుకొన్నారు అయితేవారుతమనిర్ణయాన్నితమ అనుయాయులకుతెలుపకుండా దాచిపెడుతూవచ్చారు. మొదట వారు పోటీ డాక్యుమెంట్లు, సర్క్యులర్లు, పోటీ పత్రిక, పోటీ కమిటీలు మున్నగు వాటితో బయటపడేరాదు. చివరకు పోటీపార్టీని నెలకొల్పే స్థితికి చేరాయి. వాస్తవ ఈ చీలికకు కారణంగా పేర్కొంటున్న భేదాభిప్రాయాలు, కుంటిసాకులు కేవలం మేలి ముసుగు తప్ప మరొకటి కాదు.

రాజమండ్రి మహాసభ జరిగి నప్పటినుంచి పిడివాదుల విషయంలో మనం ఎంతో సాహసరస్య ధోరణిని ప్రదర్శించాం. వారు కోరిన అనేక వాటికి సరేసరేనంటూ వచ్చాము కాని, వారిదాహం తీరలేదు సైగా పెరిగి దని ప్రదేశ్ సమితి కార్యదర్శి వివరించాడు

ప్రజా సంఘాలను చీల్చారు

వారు ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్‌ను, యువజన ఫెడరేషన్‌ను చీల్చారు. ట్రేడ్ యూనియన్‌లో వారికొకల స్థానం నామమాత్రమైనది. విచిత్ర మేమిటంటే, వినలయిన కార్మికవర్గపార్టీ తమదేనని చెప్పుకొనే, పోటీ పార్టీకి కార్మికవర్గంలో చెప్పుకోదగిన స్థానం లేకపోవటం.

విశాలాంధ్రవ తికను దెబ్బతీయాలని వారు నానా తంటాలు పడ్డారు. 1962 లో మూకుమ్మడిగా రాజీనామా లిచ్చారు. అప్పటి నుంచి ఇప్పటివరకు వారు విశాలాంధ్రను దెబ్బతీయాలని ఏమేమో ప్రయత్నాలు చేస్తున్నారు. పత్రిక సర్క్యులేషన్‌ను పడగొట్టాలని ప్రయత్నించారు. చివరకు బలవంతంగానైనా సరే, 'విశాలాంధ్ర' కార్యాలయాన్ని ఆక్రమించుకొని, దాని స్థిరధనను అడ్డుకోవాలన్న కాంక్షను వారు బాహాటంగా ప్రకటించారు. ఇందుకోసం వారు తమ అనుయాయులలో విశాలాన్ని రెచ్చగొట్టారు వారి ప్రయత్నానికి రాగల ప్రతిఘటనను దెబ్బతీయడానికి వారు మొదట కృష్ణాలంకపైన, అక్కడున్న మన పార్టీ నాయకుడైన శ్రీ దలసాని పెంకటరత్నంపైన దాడి ప్రారంభించారు. మొదటి దెబ్బతోనే, మనకు బలమైన కేంద్రంగా వున్నదానిని ఆక్రమించుకొని, అటుతరువాత విశాలాంధ్రపై ముష్టికి ఒడిగట్టాలని వారు పథకం పన్నారు.

వారు తలపెట్టిన ఈ ప్రయత్నం కూడా విఫలమైంది ఇప్పుడు వారు విశాలాంధ్ర అస్తిత్వాన్నులలో తమకు వాటా పెట్టమంటున్నారు. లేకపోతే కోర్టుల కెక్కుతామని బెదిరిస్తున్నారు. రాజకీయంగా గాని, నైతికంగా గాని న్యాయ శాస్త్రరీత్యాగాని తమ కేసు ఏమాత్రం నిలవబోదన్న సంగతి వారికి తెలుసు. వీరి పోయినవారికి మాత్ర సంస్థపై ఎట్టి హక్కు వుండదు. శ్రీ సుందరయ్య ఒకప్పుడు అఖిల భారత కాంగ్రెసు సంపు సభ్యులే అయినా, కాంగ్రెసు అస్తిత్వాన్ని కాంగ్రెసు పార్టీ యువజన, స్వతంత్ర లీగ్ కన్వీనరు శ్రీ పి. దూనతిరాయుడు కమిటీ సభ్యుని ప్రవర్తనను ఖండిస్తూ ప్రకటన చేశాడు.

తీరాంధ్ర, రాయలసీమల్లో శాంతియుతంగా విజయవంతంగా సమ్మె కొనసాగుతున్నది.

కాకినాడ కళాశాలలో సమ్మె నూటికి నూరు పాళ్ళు జరుగుతున్నది. విద్యార్థులు పెద్దఎత్తున ప్రదర్శన జరపటానికి ఏర్పాట్లు చేయగా పోలీసులు అనుమతి నివ్వ నిరాకరించటం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

నర్సాపూర్‌లో నవంబరు 16 నుండి సమ్మె విజయవంతంగా కొనసాగుతున్నది. నేడు కూడా సమ్మె ప్రశాంతంగానూ, విజయవంతంగానూ కొనసాగుతున్నట్లు యూనిక్ కమిటీ ప్రతినిధికి వర్తమానం వచ్చింది.

విజయనగరం, రాజమండ్రి, ఏలూరులలో జయప్రదంగా సమ్మె కొనసాగుతున్నది. రాజమండ్రి ప్రభుత్వకళాశాల ప్రిన్సిపాల విద్యార్థులు వెంటనే కళాశాల హాజరుకాని పక్షంలో కళాశాలను నిరవధికంగా మూసివేయగలనని బెదరిస్తూ ప్రకటన చేశారు అనవల్లే సూటికి నూటపాళ్ళు సమ్మె విజయవంతంగా కొనసాగుతున్నది

కేరళ కాంగ్రెసువారికి అబ్రహాం హెచ్చరిక

ఆహార ఆందోళనలో పాల్గొనరాదని

ఎర్నాకులం, నవంబరు 21

కేరళలోని కాంగ్రెస్‌వాదు లెవరూ ఆహార సంక్షోభానికి నిరసనగా సాగుతున్న ఆందోళనోద్యమంలో పాల్గొనరాదంటూ కేరళ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు అబ్రహాం ఆదేశించాడు. ఈ విధంగా కాంగ్రెస్‌వాదు ఆందోళనలో పాల్గొనడం, ఆందోళనకారులకు దారితీయు దమేగాక ప్రభుత్వాన్నివైతం చిక్కులలో పెడుతుందని అన్నాడు.

కేరళలో ఆహార సంక్షోభం పుట్టుమాట యథార్థమైనప్పటికీ, రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన క్రింద వుండగాబట్టి కాంగ్రెస్‌వాదు ఎవరూ ఈ ఆందోళనలో పాల్గొనరాదని హెచ్చరించాడు. ప్రస్తుతం రాష్ట్రంలోని ఆహార సంక్షోభం కొన్ని లోపాలు ఉన్నాయని ఎత్తి చూపించడానికి ప్రతిపక్ష కాంగ్రెస్ కమిటి గవర్నరుకు విన్నవించుకుంటుందని అన్నాడు.

శాంతియుత సహజీవనంపై తగాదా ఇంకా చావలేదు

చైనా పత్రికల ప్రకటనలు

పెకింగ్, నవంబరు 21

కృశ్చేవ్ "రాజకీయ మరణంతో" శాంతియుత సహజీవనం గురించి, ప్రపంచ విప్లవం గురించి చైనా-అల్బేనియాల మధ్య సమస్య విభేదాలు తొలగలేదని. అది కొనసాగుతూనే వున్నాయనీ పెకింగ్ రేడియో - పత్రికలు నేడుదయం ప్రకటించాయి.

చైనా నాయకులు తయారుచేసిన "కృశ్చేవ్ మరణ నర్దపిశెట్" అంటూ చైనా పత్రికలు పెద్దవార్తలతో మొదటి పేజీలో వ్యాసాలు వ్రాశాయి.

రెన్మిన్ రిబావో (పీపుల్సుడైలీ), ప్రొలెటేరియన్ ఆఫ్ ఏవన్ అండ్ సోవరిజం పత్రిక ఇటీవలి రివ్యూ ప్రతిని సుదీర్ఘంగాసమీక్షిస్తూ, "చైనా కమ్యూనిస్టు పార్టీని పేరుపెట్టి నిందిస్తున్న వ్యాసాలు దీనిలోదాలావున్నాయి" అంది.

రాంచీలో కామరాజ్‌కు

రాంచి, నవంబరు 21

దేశంలో సోషలిస్టు సమాజాన్ని త్వరితంగా స్థాపించుటకు కాంగ్రెస్‌తో సహకరించవలసిందిగా నేడిక్కడ బీహార్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఒక బహిరంగ సభలో కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

ఈ సభలో చోటానాగపూర్ ప్రజలతరపున మూడులక్షల పరిపాలన రూపాయల నష్టపరిహారం బీహార్ రాష్ట్రం గ్రామ సంప్రదాయతీలాభ మంత్రి శ్రీ ఎస్. కె. పాగే, శ్రీ కామరాజుకు సమర్పించారు.

బీహార్ రాష్ట్రానికి శ్రీ కామరాజ్ రావటం ఇదే ప్రథమ పర్యాయం.

జపాన్ కమ్యూనిస్టు పార్టీ మహాసభ

చైనా ప్రతినిధులకు వీసాల నిరాకరణ

టోక్యో, నవంబరు 21

వచ్చేవారం ప్రారంభం కానున్న జపాను కమ్యూనిస్టుపార్టీ మహాసభకు వస్తున్న చైనా, ఉత్తర కొరియా, ఉత్తర వియత్నామ్ ప్రతినిధులకు వీసాలివ్వ నిరాకరించేందుకు జపాను ప్రభుత్వం నిర్ణయించింది

పెకింగ్ మేయరు పెంగ్‌చెన్ నాయకత్వాన 12 మంది చైనా ప్రతినిధులు ఎగరు రావలదారని వార్త.

ఈ ప్రతినిధి వర్గాలు జపానుకు రావడం జపాను అంతరంగిక వ్యవహారాలలో కలగచేసుకోవడమే అవుతుందని జపాను న్యాయశాఖ పంపిన మీద ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చింది.

రక్షణ మంత్రి స్వదేశాగమనం

బొంబాయి, నవంబర్ 22

బ్రిటిష్ కొత్త లేబర్ ప్రభుత్వంతో భారత రక్షణాపనరాల గురించి సంప్రతింపులు ముగిందుకొని, రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు యిక్కడికి తిరిగి వచ్చారు.

ఈ తర్వాత జరిగినదీర్ఘ తన జనసంతృప్తి కల్గించిందనీ, వారు మన రక్షణాపనరాలపట్ల అవగాహనను మనుభవనూ జనపరిచారని ఆయన విమాన శ్రయంలో పి. టి. ఐ. విలేకరితో చెప్పారు.

శాంతాక్రుజ్ విమానాశ్రయంలో అనేకమంది అధికార, అనధికార ప్రముఖులు ఆయనకు స్వాగత మిచ్చారు.

తొలి వార్తలు

లండన్, నవంబరు 21

శ్రీ చవాన్ యీరోజు పుదయమే స్వదేశం బయలుదేరారు. విమానాశ్రయంలో జరిగిన వత్రికా గోష్ఠిలో ఒక విలేకరి ప్రశ్నకు జవాబిస్తూ, "అడుపు వద్దకిలో బ్రిటన్ నుండి డెస్ట్రాయర్ నౌకలను తీసుకోవడమనేది చిన్న విషయం, ఆ విషయాన్ని జుట్టుగా దర్శించి చేయ్యకోవలసి వుంటుంది. అదింకా నిర్ణయం కాలేదు' అన్నారు.

బొంబాయి డాక్

బొంబాయిలోని మజగామ్‌డాక్, మూడు ఫ్రిగేట్ల నిర్మాణంకోసం బ్రిటన్‌యివ్వజూపిన 47 లక్షల పౌండ్ల ఋణం గురించి ఆయన వ్యాఖ్యానించలేదు.

"అందుకోసం బ్రిటన్ ఋణ మిచ్చింది. అంతకుమించి చెప్పాల్సిందేమీ లేదు మాత్రం అని ఆయన అన్నారు.

మరో విలేకరి ప్రశ్నకు జవాబిస్తూ, భారతదేశానికి ఇండోనేషియాతో అత్యంత మైత్రీపూర్వకమైన సంబంధాలున్నవనీ, కాగా అటు నుండి భారత తీరానికి ప్రమాద మేమీలేదని ఆయన అన్నారు.

బ్రిటన్‌లో తాను ప్రధాని విల్సన్‌తో దర్శన జరుపుతున్న సందర్భ లో 'గార్డియన్' అనే పత్రిక ప్రచురించిన వ్యాఖ్యను ఆయన నిరాకరించారు.

ఆ పత్రిక యిలా రాసింది: భారత సముద్ర తీరానికి చైనా నుండేగాక, ఇండోనేషియానుండి కూడా ప్రమాదం వుందని శ్రీ చవాన్ విల్సన్‌కు చెప్పారు. భారత నౌకాదళంలోని నౌకలన్నీ చాలా పాతకాలం నాటివి. ఇండోనేషియాకు అధునాతనమైన నౌక లున్నవి. వాటిని ఆ దేశం రష్యానుండీ, అమెరికానుండి సంపాదించింది అని చవాన్ చెప్పారు."

శ్రీ చవాన్ గార్డియన్ వ్యాఖ్యను పూర్తిగా తిరస్కరించారు.

బ్రిటిష్ వర్గాల మూగనోము

భారత నౌకాదళంలో ఓడిరాన్ తరగతి జలాంతర్గాములిర్మాణానికి ఋణమిచ్చేయడమూ, సాంకేతికంగా సహాయపడేయడము బ్రిటిష్ ప్రభుత్వం మాత్రప్రాయంగా సమ్మతించిందంటూ పత్రికల్లో వెల్లువెడిన వార్తల గురించి అధికారులు ఔనన్నగానీ లేదనిగానీ వ్యాఖ్యానించడంలేదు.

ప్రభుత్వ ప్రకటనలో చెప్పినదానికి మించి, సజావేటుగా జరిగిన యీ చర్చలగురించి చెప్పవలసిందేమీ లేదు. అంటూ కామన్వెల్తు వ్యవహారాల కార్యాలయం ఉన్నతోద్యోగి ఒకరు చెప్పారు.

విద్యార్థి సమ్మె

(1వ పేజీ తరువాయి)

కమిటీకి చెందిన ఆ వ్యక్తి చెప్పుతీసుకొని, కొట్టగా పరిస్థితి విషమించిందని యూక్షన్ కమిటీప్రతినిధికి వర్తమానం అందింది. తర్వాత విద్యార్థులు పట్టణ వీధుల్లో పెద్ద ఎత్తున ఈ రేగింపు జరిపారు. శాంతియుత ధర్నా పికెటింగ్ చేస్తున్న విద్యార్థిని కళాశాల కమిటీకి చెందిన వ్యక్తి చెప్పుతీసుకొని కొట్టటాన్ని కళాశాల విద్యార్థులు గుడివాడపట్టణ విద్యార్థిసంఘం విరసిస్తున్నారు స్థానిక కళాశాల విద్యార్థి కృష్ణాజిల్లా విద్యార్థి యువజన, స్వతంత్ర లీగ్ కన్వీనరు శ్రీ పి. దూనతిరాయుడు కమిటీ సభ్యుని ప్రవర్తనను ఖండిస్తూ ప్రకటన చేశాడు.

తీరాంధ్ర, రాయలసీమల్లో శాంతియుతంగా విజయవంతంగా సమ్మె కొనసాగు తున్నది.

కాకినాడ కళాశాలలో సమ్మె నూటికి నూరు పాళ్ళు జరుగుతున్నది. విద్యార్థులు పెద్దఎత్తున ప్రదర్శన జరపటానికి ఏర్పాట్లు చేయగా పోలీసులు అనుమతి నివ్వ నిరాకరించటం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

నర్సాపూర్‌లో నవంబరు 16 నుండి సమ్మె విజయవంతంగా కొనసాగుతున్నది. నేడు కూడా సమ్మె ప్రశాంతంగానూ, విజయవంతంగానూ కొనసాగుతున్నట్లు యూనిక్ కమిటీ ప్రతినిధికి వర్తమానం వచ్చింది.

విజయనగరం, రాజమండ్రి, ఏలూరులలో జయప్రదంగా సమ్మె కొనసాగుతున్నది. రాజమండ్రి ప్రభుత్వకళాశాల ప్రిన్సిపాల విద్యార్థులు వెంటనే కళాశాలకు హాజరుకాని పక్షంలో కళాశా

విశాలాంధ్ర
రేడియో
మంగళవారం, నవంబరు 24
శక 1888 ★ మార్గశిర 3

విజయవాడ
357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు. 6-40 అం. వా: 6-45 భక్తిరంజని (వి. రి). 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 కదంబం: 7-30 సరోద: 8-00 అం. వా: 8-15 ప్రాంజలి: 8-30 ఎ. జగన్నాథన్. 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 రాష్ట్రగానం (స్టూడియో రికార్డింగ్). 11-45 మానవ జీవితం - ఎదారి ప్రాంతంలో: ఎ. రామారావు ప్రసంగం (హై. రి): 12-15 వార్తలు - వ్యాఖ్యలు: 12-30 కార్మికుల కనీసవేతనము: జె. రామామణయ్య ప్రసంగం. అభ్యుదయ వేదిక. గానసుధ (గ్రామఫోను రికార్డ్. హై. రి): 1-00 వనితావాణి: 1-30 గానసుధ (గ్రా రి): 1-40 హి. వా: 1-50 తె. వా: 2-00సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థులరేడియోగోష్ఠి 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 ఫిల్మ్‌సంగీతం: 7-45 హై రిలే: 8-00 ఎ. జగన్నాథన్: 8-30 ఉభయకుశలోపరి. 8-45 లలితసంగీతం (గ్రా. రి): 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 అంగ్లమువ: 9-25 విరామసంగీతం (గ్రా రి): 9-30 శంఖధ్వని. 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ
405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 భక్తిరంజని (వి రి). 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 సంకీర్తనం: 7-30 అలమేలూ వెంకటేశన్. 7-45 తుమీ: 8-00 అం. వా: 8-15 వి. వలె: 8-30 వి. వలె: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాలలకు. 12-15 గీత్. భజన్: 12-30 కార్మికులకు. 1-00 స్త్రీల కార్యక్రమము (వి. రి): 1-30 వాద్యగోష్ఠి. 1-40 హిం. వా. 1-50 తె. వా. 2-00 గీత్. భజన్: 2-10 ఉ. వా: 2-20 సితార్ (గ్రా. రి). 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం. 6-20 హై. వి. వలె: 7-00 తె. వా: 7-15 హై వి. వలె. 7-30 నగరవాణి: 7-45 రేడియోవార్తా వాహిని. 8-00 మీరు కోరిన పాటలు (గ్రా. రి): 8-30 సుగంధసంగీత్: 8-45 ఈమాసపు పాట: 8-50 విరామసంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9 00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 అత్యవసర పరిస్థితిపై సంచికా కార్యక్రమము (వి. రి): 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - బి

కడప
265.1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం
322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై.ఎ.వలె: 7-45 సమాప్తి
60.12 మీ (4990 కిలోసై.)
6-00 హై. ఎ. వలె: 9-00 సమాప్తి.
42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 11-45 హై ఎ వలె. 2-10 అలమేలూ వెంకటేశన్: 2-30సమాప్తి

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె. 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి. 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 జానపదగేయాలు. 7-45 హై. ఎ. వలె. 8-30 తల్లి. మృదుగం. 8.45 హై ఎ. వలె. 9 15 అభిజ్ఞుల అభిప్రాయం: 9-30 హై. ఎ. వలె: 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి
211.3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానము. 7-00 తె. వా: 7-15 సంగీత మంజరి (గ్రా. రి): 7-30 ఇళైవట్టం (గ్రా. రి): 8-00 అం. వా: 8-15 సమాప్తి.

211-3 మీ (1420 కిలోసై)
41-90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు: 12-30 మాధ్యమిక పాఠశాలలకు. 1-00 వి. సుశీల. 1-30 అం. వా: 1-40 గీతమంజరి (గ్రా రి). 1-50 తె వా: 2-00 మధురగీతం (గ్రా. రి). 2-10 ఉన్నత పాఠశాలలకు: 2-40 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: (గ్రామఫోన్ రికార్డ్): 6-00 అం. వా: 6-05 మ. ఎ. వలె: 6-20 స్థానిక ప్రకటనలు, వాతావరణ సూచన ఆంగ్లం. 6-30 కార్యక్రమవివరణ: (తమిళం) 6-35 ప్రేమాదారై స్వామి: 7-00 తె వా: 7-15 వేణువు. 7-30 సద్యనాటిక (తమిళం): 7-45 ఎమ్ తి గౌరీకుమారి - వీణ (తి రి): 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం. వా. 9-15 ఆంగ్ల ప్రసంగం: 9-30 అమరశిల్పి జక్కన్న (సంక్షిప్త శబ్ద చిత్రం. తెలుగు): 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

ఉయ్యూరు చక్కెరఫ్యాక్టరీ చెరకు మడ్డినీటివల్ల అనేక గ్రామాల రైతులకు ముప్పు

కొల్లేటి రైతురక్షణ సంఘం హెచ్చరిక

కైకలూరు, నవంబర్ 21

కొల్లేటి రైతు రక్షణ సంఘం అధ్యక్షులు శ్రీ యలమంచిలి భాస్కరరావుగారిలా ప్రకటిస్తున్నారు:

"ఉయ్యూరు వందదార ఫ్యాక్టరీ చెరకు మడ్డి నీరు (మొలాసెస్ వాటరు) దండ్రాయ కాలువ దరి గ్రామాల ప్రజలకు ఒక జటిల సమస్యగా తయారైంది. దండ్రాయ కాలువ 20 మైళ్ళ పొడవున ఇరువైపులా గల 30 గ్రామాల ప్రజలు ఉయ్యూరు వందదార ఫ్యాక్టరీ చెరకుమడ్డి నీరు చెడుపరిణామాలవల్ల గత 15 సంవత్సరాలుగా అనేక కష్టనష్టాలకు గురియగుచున్నారు.

వందదార ఫ్యాక్టరీ చెరకు మడ్డి నీరు (మొలాసెస్‌వాటరు) ఫ్యాక్టరీ నుండి పుల్లేటి క్రిందుగా గొట్టాల ద్వారా రైవన్ కాలువకు యెగినపాడు అండర్ టన్నెలు దాటించి దండ్రాయకాలవలో కలువబడెను. దండ్రాయ కాలువ ద్వారా చెఱకు మడ్డి నీరు యావత్తూ కొల్లేటిలోనికి ప్రవహించుచున్నది.

చెఱకు మడ్డి నీరు నల్లగా చిక్కగా గొలుకంపుకొట్టును దండ్రాయ కాలువ కిరువైపుల గల గ్రామాల ప్రజలు కమ్మని గాలి పీల్చుకొనుటకు నోచుకోకు దాయాన్నారు. దండ్రాయ కాల్వ వక్రంగా గ్రామాంతరాలకు ప్రయాణం జేసే ప్రజలు దుర్వాసన భరింపలేక ముక్కులు మూసుకొని సవారీలు సాగించే దృశ్యాలు వర్ణనాతీతము. రకరకాల దోమలు. సునములు, పురుగులు గ్రామాలలో వ్యాపించి వ్యాధులకు మూలమై ప్రజారోగ్యాన్ని భంగపర్చుచున్నవి.

వందదార ఫ్యాక్టరీ ప్రతి సంవత్సరం నవంబరు నెలలోగాని డిసెంబరు నెలలోగాని పీజన్ ప్రారంభమై మేనెలవరకు చెఱకు ఆడుతూనేయుండును. ఇదేసమయమందు దండ్రాయ కాలువనీరు వ్యవసాయమునకుగాని, పశువులు నీరు త్రాగుటకుగాని, రైతులకు అత్యవసరం, దిగువ ప్రాంతాల్లో దండ్రాయ కాలువ కిరువైపులమంచి నీటి చెరువులులేవు మనుష్యులు, పశువులు దండ్రాయ కాలువనీటినే త్రాగుటకు ఉపయోగింతురు.

చెరకు మడ్డి నీరు దండ్రాయ కాలువకు మళ్ళించుటవల్ల ఈ ప్రాంత ప్రజలు పడే బాధ చెప్పనలవి గాదు. దుర్వాసన గొట్టుచున్నదనూ పశువులు, గొర్రెల మందలు త్రాగి జబ్బులు తగిలి విపరీతంగా చనిపోవుచున్నవి. వేసవిలో బావుల్లో పనిపాటలు కొనసాగించే రైతులు దుర్వాసన భరింపలేకను మంచినీరు దొరక్కను ఎనిపాటలు కుంటువడు చున్నవి. వ్యవసాయ పనులకు అంతరాయ మేర్పడుచున్నది.

చెరకు మడ్డినీరు దండ్రాయకాలువ ద్వారా కొల్లేటిలోనికి ప్రవహించుచున్నది. ఈ మడ్డి నీరు తగలగానే కొన్నివేల రూపాయలు ఖరీదుజేసే దావలు దచ్చి పనికిరాకుండా పోవుచున్నవి కొల్లేటిలో చేపల వృత్తే జీవనాధారంగా కాలం వెళ్ళబుచ్చుచున్న అనేక గ్రామాల ప్రజలు ఈ దుష్పరిణామానికి గురై నివారిత కష్టనష్టాలకు లోనగు చున్నారు.

చెరకు మడ్డినీరు కొల్లేటిలో పారిన మేరకు పెరిగిన పచ్చిక దవదవలాడుచూ పెరుగును, ఈ పచ్చికను పశువులు ఆప్యాయంగామేయవు. కంపుకొడుతూ యుండును. ఆరగామేసినా పశువులు ఆరోగ్యంగా జీవించవు. తరచువ్యాధులకు గురియగు చున్నవి. ఈ ప్రాంతంలో పశువుల మరణాల సంఖ్య అత్యధికముగా యున్నది. ఈ ప్రాంత పశువులు మరొక ప్రాంతంలోననవ్వవు.

దండ్రాయ కాలువ దిగువభాగంలో వేసే దాళవాపైర్లకు చెరకు మడ్డి తగిలి పైర్లుబొందుపోయి నష్టం కుంటువడుచున్నది. రసాయనాల సమ్మేళనం ఈమడ్డి నీరులో అధికంగా యుండుట వల్ల పైర్లు ఈ నీటి ప్రభావాన్ని తట్టుకో జాలవు. అందువల్ల పైర్లు సక్రమంగా పండవు.

అనేక విధాల చెరకు మడ్డి నీటివల్ల సంభవించుచున్న నష్టాలను రైతులు ప్రభుత్వానికి ఫ్యాక్టరీ యాజమాన్యానికి మహజర్ల ద్వారా గత పదిహేను సంవత్సరాలుగా అందోళన జేసి తెలుపుతూనే వస్తున్నారు. ఫ్యాక్టరీ దగ్గరలో కొంత భూమిని సేకరించి చిన్న రిజర్వాయరు ఏర్పాటు జేసి అందులోనికి మడ్డి నీటిని మళ్ళిస్తామన్నారు. గాని గత పదిహేను సంవత్సరాలనుండి ఆచరణలో జరిగింది. శూన్యం.

కాన ప్రభుత్వము, ఫ్యాక్టరీ పాలకవర్గం వారు శ్రద్ధజేసి వెంటనే తగు చర్యలు గైకొని చెరకుమడ్డి రిజర్వాయరును నిర్మించి రైతులకు సంభవించే నష్టాలను వారించి రైతులను ఆదుకోవలసిందిగా విజ్ఞప్తి జేయుచున్నాను.

కమ్యూనిస్టు పార్టీ నిధికి వరికోత

విజయవాడ, నవంబరు 21

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా కొల్లూరు గ్రామ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు పానుభూతి పరులు 70 మంది ఎర్ర జెండాలతో నినాదాలిచ్చుకుంటు ఊరేగింపుగా వెళ్ళి గ్రామ కమిటీ సభ్యులైన శ్రీయన్నె ఉమామహేశ్వరరావుగారి వంపైదు 7 ఎకరములు కోసి రు. 140 లను పార్టీ నిధికి కానుకగా ఇచ్చారు. (ఏ. పి.)

కాజీలో

కృష్ణాజిల్లా దివితాలూకా కాజగ్రామవాసులు మట్లపూడిపల్లిగ్రామవాస్తవ్యులైన వ్యవసాయ కార్మికులు 63 మంది వరికోత కోసి రు 56 లు కమ్యూనిస్టుపార్టీకి కానుకగా యిచ్చారు.

కేంద్ర ఆర్థికశాఖ మాజీ డిప్యూటీ మంత్రి శ్రీమతి తారా శ్వేశ్వరీసిన్హాపై విచారణపూర్తయిందని హోంమంత్రి రాజ్యసభలో విన్నవించారు.

భారత - పాక్ సరిహద్దుల్లో సంఘర్షణలు

5 గురు పాకిస్తానీయులవధ: 9 మందికి గాయాలు

జమ్మూ, నవంబరు 21

సరిహద్దుల్లో నౌషిరా రంగంలోని భారత గస్తీదళానికి, పాకిస్తాన్ రక్షకార్లకు విన్న రెండుచోట్ల జరిగిన పోరణలో 6 గురు పాకిస్తానీయులు మరణించినట్లు, మరో 9 మంది గాయపడినట్లు ఇక్కడికి అందిన అధికార వర్తమానంబట్టి తెలుస్తున్నది.

ఈ పాకిస్తానీ రక్షకార్లు భారతీయ భూభాగంలోకి ప్రవేశించి, గస్తీదళంపై కాల్పులకు పూనుకొన్నారని ఈ వర్తమానం తెలియచేస్తున్నది

ఈమధ్య పాకిస్తాన్ సైనికులు కొత్తగా 5 సార్లు యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించారు.

త్రిపుర సరిహద్దుల్లో పాకిస్తానీల కాల్పులు

అగర్తలా నవంబరు 21

త్రిపురలోని ఖోవాయి సబ్‌డివిజన్‌కు చెందిన కారంగిఖేరా ప్రాంతంలో నేటికి మూడు రోజులుగా తూర్పు పాకిస్తాన్ సైనికులు చెదురు మదురుగా కాల్పులు కొనసాగిస్తున్నారని ఇక్కడకిచేరిన అధికార వర్తమానం తెలుపుతూ వుంది సరిహద్దు ప్రాంతంలో ఉన్న పోలాలలోని పంటను భారతీయ రైతులు సూర్యుకోసుండా చేయడానికి ఈ కాల్పులు సాగిస్తున్నట్లు భావిస్తున్నారు. ఈ విషయంలో త్రిపుర ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి నివేదన తెలిపింది.

'ఫిప్టీ ఫిప్టీ' సూత్రంపై ప్రధాని శాస్త్రి మోజు

న్యూఢిల్లీ, నవంబరు 21

బహిరంగసభల్లో ఏ భాషలో మాట్లాడాలనే సమస్యపై 'ఫిప్టీ-ఫిప్టీ' సూత్రాన్ని అనుసరించటం తనకు ఇష్టమని ప్రధాని శాస్త్రి అన్నారు

స్థానిక బిడ్డలమిల్లులజుబ్లీ ఉత్సవాలకు ప్రారంభోత్సవంచేస్తూ ప్రజలను ఇంగ్లీషులో సంబోధించి, ఉపన్యాసాన్ని హిందీలో చేశారు.

సభాసదులను ఇంగ్లీషు భాషలో సంబోధించటం, ప్రసంగాన్ని హిందీ భాషలో చేయటంవలన ఫిప్టీ-ఫిప్టీ సూత్రం అమలుజరుపబడిందని శ్రీశాస్త్రి వివరించారు.

9 మంది భారత సైనికులజాడ తెలియని వైనం

న్యూఢిల్లీ, నవంబరు 21

ఇటీవల భారత పాకిస్తాన్ యుద్ధ విరమణ రేఖవద్ద జరిగిన సంఘటనల సందర్భంలో భారత గస్తీ దళాలకు చెందిన సైనికులు 9 మంది కనిపించటంలేదని, పాకిస్తాన్ సైనికులు వారిలో కొందర్ని గానిలేక అందర్నిగాని బందీలుగా తీసుకొనివోయి వుండవచ్చునని కేంద్ర రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఎస్. రాజా నేడు లోక్‌సభకు తెలియ జేశారు.

ఈ తొమ్మిదిమందిలో ఇద్దరు ఆఫీసర్లు కూడా గలరని వీరు తెలిపారు.

ఈ తప్పిపోయిన 9 మంది జాడ విషయం కనుగొనటంలో కృషిజేయవలసిందని, పాకిస్తానీలు వీరిని బందీలుగా తీసుక పోయారేమో అనే విషయాన్ని తమ పరుకుదీని ఉపయోగించి కనుగొని తెలియజేయ వలసిందని ఐక్యరాజ్య సమితి పరిశీలకులకు విజ్ఞప్తి జేశామని తెలియజేశారు.

పాకిస్తాన్ ప్రభుత్వం అధికారుల్ని ఈ విషయమై విచారించి సమాచారాన్ని అందజేయవలసిందిగా కరాచీలోని భారత హైకమీషనర్‌ని ఆదేశించటం జరిగిందనికూడా తెలిపారు.

ఈ జాడ తెలియని తొమ్మిదిమందిలో విక్రమసింగ్ జైకాలియా (ఆఫీసరు) మాత్రం పాకిస్తానీల కస్టడీలో వున్నట్లు తమకు అందిన సమాచారంవల్ల రూఢిగా తెలుస్తున్నదని కాని మిగతావారి జాడ విషయం ఏమాత్రం తమకు తెలియ రాలేదని చెప్పారు.

అణుబాంబు పరీక్షలకు మంగోలియా వ్యతిరేకత

శాంతియుత సహజీవనం తమ ధర్మమని మంగోలియా రాయబారి

మాస్కో నవంబరు 21

మాస్కో అణుపరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందాన్ని వ్యతిరేకించి, చైనా అణుబాంబు పరీక్ష చేయడం మంచిది కాదని మంగోలియన్ పీపుల్స్ రిపబ్లిక్ అయిష్టం ప్రకటించింది.

రిపబ్లిక్ నలుబదవ జన్మదినోత్సవం సందర్భంగా సోవియట్‌లోని మంగోలియా రాయబారి లువ్‌సాన్ చుర్తేమా పత్రికా గోష్ఠి జరిపారు. చైనా అణుబాంబును పేల్చడం విషయమై మంగోలియా రిపబ్లిక్ అభిప్రాయాన్ని ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు.

"మాస్కో అణుపరీక్షల నిషేధ ఒప్పందం మీద సంతకంపెట్టిన దేశాలలో మంగోలియా రిపబ్లిక్ ఒకటి. అణుబాంబును తయారుచేయగలంత విజ్ఞానశాస్త్ర పరిజ్ఞాన స్థాయికి చైనా చేరుకొన్నది. దానిని వ్యతిరేకించవలసిన అవసరంకనబడదు. అయితే మనం అణు యుద్ధం రాకుండా చేయడానికి కృషిచేస్తున్నాము. ఆ సందర్భంగా చైనా అణుబాంబు పరీక్షచేయడం, మాకు నచ్చలేదు"

అణ్వస్త్ర నిషేధానికై అగ్రనాయక సమావేశం జరపాలన్న చైనా ప్రతిపాదనను ఒక చైనావిలేకరి రాయబారికి గుర్తుచేయగా ఆయన ఇల్లా అన్నారు.

'అణు పరీక్షల పాక్షిక నిషేధాన్ని, పూర్ణ నిషేధాన్ని కూడ మేము సమర్థిస్తాం.

"స్వాతంత్ర్యం సంపాదించుకొన్న స్వటినుంచీ మంగోలియా ప్రజలు విజయవంతంగా పురోగమిస్తున్నారు. (1924 లో మంగోలియా చైనా ఆధిపత్యం నుంచి విముక్తమయింది) ఇప్పుడు నాలుగో సంవత్సర ప్రణాళికకు దేశం సమాయత్తమవుతూంది. వ్యవసాయ ప్రధాన పారిశ్రామిక దేశంగా వున్న మంగోలియాను త్వరితంగా పరిశ్రమ ప్రధాన వ్యవసాయిక దేశంగామార్చే టందుకు ఆ ప్రణాళిక ఉద్దేశించబడింది.

"మంగోలియా ఇతర దేశాల వ్యవహారాలలో కలగచేసుకోకుండే రీతిగా శాంతియుత సహజీవనం సాగించేటట్లుగా తన విదేశాంగ విధానాన్ని రూపొందించుకొంది.

"సోషలిస్టు దేశాలలో అగ్రగణ్యమైన సోవియట్‌యూనియను మంగోలియాకు ఆర్థికంగానూ, పారిశ్రామికంగానూ వృద్ధిపొందేటందుకు తోడ్పడుతూంది.

"ఇతర శాంతికాముకరాజ్యాలన్నింటితో కలిసి మంగోలియా వృద్ధి క్షతలను తగ్గించే టందుకూ, అణుయుద్ధం రాకుండేటందుకూ కృషి చేస్తూంది."

బస్తా బియ్యం

జూపూడి, నవంబరు 21

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా జూపూడి గ్రామ కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ సమావేశం యీ నెల 10 వ తేదీన శ్రీ బొడ్డు యేసురత్నంగారి అధ్యక్షతను జరిగింది.

రాష్ట్ర వార్డీ మహాసభకు 1 బస్తా బియ్యం వసూలు చేయాలని తలంచి 15 మంది పార్టీ సభ్యులు ఒకరోజు యింటింటికి తిరిగి 1 బస్తా బియ్యం వసూలుచేసి అందించారు.

ఢిల్లీలో హౌస్ సర్జన్ల నిరవధిక సమ్మె

చీఫ్ కమీషనరుతో హౌస్ సర్జన్ల ప్రతినిధుల చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 21

ఢిల్లీలోని అతు హాస్పిటళ్ళలో గత మూడు రోజులుగా జరుగుతున్న హౌస్ సర్జన్ల సమ్మె నేడు నాల్గవరోజున కూడా కొనసాగుతున్నది.

ఢిల్లీ చీఫ్ కమీషనరును నేడు హౌస్‌సర్జన్ల ప్రతినిధులు కల్సుకొని తమ కోర్కెలను నివేదించారు.

సమ్మె చేస్తున్న హౌస్ సర్జన్ల ప్రతినిధి పత్రికావిలేకరులతో మాట్లాడుతూ ఆరోగ్యశాఖ మంత్రి తమ కోర్కెలను అర్థికశాఖ మంత్రికి వెంటనే సంపేట్లు చూడాలని, వానిపై అర్థిక మంత్రిత్వశాఖ నిర్ణయాలుత్వరలోవచ్చేట్లుచూడాలని తాము చీఫ్‌కమీషనరును కోరినట్లుతెల్పారు తమ కోర్కెలనుపరిశీలించేందుకు వైద్యసంస్థల అధిపతులతోనూ, గొప్ప డాక్టర్లతోనూ ఒక సంఘాన్ని నియమించటానికి చీఫ్ కమీషనరు అంగీకరించారని ప్రతినిధి తెల్పారు. ఈ సంఘం చేసేనిపార్సులను ఆరోగ్యశాఖమంత్రికి సవరగలనని, అవే వాటిని అమలుపరచే విషయంలో తాను హామీఇవ్వజాలనని చీఫ్ కమీషనర్ తెల్పారని ప్రతినిధి అన్నారు.

ఢిల్లీలోని అతు ఆస్పత్రులలోని హౌస్ సర్జన్లు తమ ఆదాయాన్ని పెంపుదలచేయాలని ఉద్యోగ సౌకర్యాలను అధికం చేయాలని కోరుతూ నిరవధికసమ్మెను చేస్తున్నారు.

హామీబందీల గూర్చి నైరోబీలో చర్చలు

నైరోబీ, నవంబరు 21

స్టాన్లీవిల్లేలో హామీబందీలుగా పట్టబడిన తెల్లవారినిగురించి చర్చలు నేడు నైరోబీ సమీపంలోని గటుంధూరో ప్రారంభమైనాయి కాంగో తిరుగుబాటుదారుల విదేశాంగ మంత్రి థామస్ కాంజా సమావేశాని కింకా రాలేదు

ఈ చర్చలు కీన్యా ప్రధాని జోమో కెన్యాటా ఇంటివద్ద జరుగుతున్నాయి కాంజా వచ్చేలోపునచర్చలు ప్రారంభించామని కెన్యాటా అన్నారు. కాంజా ఎక్కడున్నదీ తెలీదు.

ప్రాంతీయ సైనిక దినోత్సవం

న్యూఢిల్లీ, నవంబరు 21

ఈ రోజున దేశమంతటా ప్రాంతీయ సైనిక దినోత్సవం జరపబడింది.

ఈ సందర్భంలో ఢిల్లీలో ఎర్రకోట ఎదుట సైనిక విన్యాసాలు జరిగాయి జనరల్ జె. ఎన్. చౌదరి సైనిక వందనాన్ని స్వీకరించారు.

జాతీయ విముక్తి పోరాటాలు

(2 వ పేజీ తరువాయి)

చేయగలుగుతారు. ఇల్లాంటి లక్షణాలన్నీ అమరడం సాధారణంగా జరిగేది కాదు. మొట్ట మొదటి ఆటంకాలను అధిగమించి స్వాతంత్ర్యంసంపాదించాలన్నా జాతీయ ప్రజాతంత్ర విప్లవం ఈ ప్రాథమిక కష్టాలను ఎదుర్కోవలసిందే మార్క్సిస్టు నాయకత్వమే ఆ బాధ్యతలను నెర వేర్చగలదని సర్వసాధారణంగా కమ్యూనిస్టు లనుకోవడంలో ఆశ్చర్యం లేదు

సోషలిస్టు ఆర్థిక బలంతో సూతనావకాశాలు

పారిశ్రామికంగా వెనుకబడివున్న రష్యా ప్రపంచ సామ్రాజ్యవాదపు గుత్త వ్యవస్థను చీల్చుకొని పారిశ్రామిక పాంకేతిక విషయాలలో వృద్ధి పొందకలిగింది. రష్యా విప్లవం అనిధంగా మార్గదర్శి అయింది ఈ విషయంలో సోవియట్ ఆర్థికాభివృద్ధి మార్గమూ, వివిధ ఆసియా - ఆసియా దేశాలలో అనుసరిస్తున్న మార్గమూ ప్రాథమికంగా ఒకేవిధంగా వుంది. రాజకీయ, ఆర్థిక వ్యవస్థలు భిన్నమైనా రెండు సందర్భాలలోనూకూడా జారీపరిశ్రమలకు కావలసిన పెట్టుబడులను ప్రభుత్వ వ్యవహారాల ద్వారా సంపాదిస్తున్నారు.

అప్పటినుంచీ ప్రపంచ పరిస్థితులలో రెండు ప్రధానమైన మార్పులు తటస్థ పడ్డాయి రాజకీయ పరిణామాలలో ఇంతవరకు తీసుకువచ్చిన ప్రజాతైతన్యస్థాయి, ఆ పుడ్యమంయొక్క నిర్విరోధ్యమయిన బలమూ విస్తృతీ ఈరెండు మార్పులూ వచ్చాయి.

బలాబలాలలో వచ్చిన మార్పులతో వెనకటి మాదిరిగా తుపాకి చూపి బెదరించి లొంగతీసే పద్ధతి పొగడలేదు. నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలోకి సామ్రాజ్యవాద ప్రభుత్వం అడుగు పెట్టడం సులభంకాదు ఇవివరలో, బహుశగా వున్న దేశం ఎత్తుకమడి ఆర్థికంగా పూర్తి విముక్తిని సాధిస్తే తప్ప రాజకీయంగానూ, న్యాయవిధానంలోనూ దానికి పెద్దతనం ఏమీ వుండేదికాదు. ఇప్పుడలాకాదు ఈ దాడు ఆర్థికంగా పూర్తి స్వాతంత్ర్యం సంపాదించుకొనక పూర్వమే, ఆ దేశనాయకులు చూపే పొరపాను పట్టి అది అనుభవించే స్వాతంత్ర్యం యొక్క పరిమితి వుంటూంది.

బూర్జువావర్గం సాహసిస్తూంది.

బలాబలాలలో పెద్దమార్పు వచ్చిన ఈ పరిస్థితులలో జాతీయ బూర్జువావర్గం పాత్ర ఏమిటి? సంగ్రహంగా చెప్పాలంటే ఈ నూతన పరిస్థితులు జాతీయ బూర్జువావరానికి సామ్రాజ్యవాదాన్ని ధిక్కరించగల ధైర్యాన్ని ఇచ్చాయి.

20 వ పార్టీ మహాసభకు కూడా పూర్వమే కామ్రేడ్ అజయ ఘోష్ ఈ విషయాన్ని బయటకు తెచ్చారు. అది ప్రకటించబడిన పదో ఏట ఈ జాతీయ విముక్తి పోరాటం సమస్య చర్చకు వచ్చింది. భారత కమ్యూనిస్టు పార్టీకి నిజంగా ఇది గర్వకారణం.

ప్రథమంలో సోవియట్ తప్పు ఆలోచన

ఈ నూతన దశలో వలస దేశాలన్నింటా ప్రజల చైతన్యం నూతన స్థాయికి చేరుకొంది. దాని ఒత్తిడిని వలస వ్యవస్థ ఏ మాత్రమూ నిగ్రహించలేకపోయింది దీని పరిణామంగా వచ్చిన మొదటి విసురులో ఇండియా, బర్మా, ఇండొనేషియాలు విముక్తి పొందాయి. కాని దానిని మనం సరిగ్గా అర్థం చేసుకోలేదు. బ్రిటిష్‌సామ్రాజ్యవాదులూ, భారతీయ బూర్జువా వర్గమూ కుమ్మక్కయ్యారను కొన్నాం. అందుచేతనే భారతదేశపు విదేశాంగ విధానం "యుద్ధోన్మాదులకు సాయపడేదిగానూ, భారత ప్రజలను వారి సహజ మిత్రులయిన స్వాతంత్ర్య కాముక ప్రజలనుంచి దూరం చేసేదిగానూ" వున్నదని మొదట సోవియటు యూనియను భావించింది.

1940-50 అనుకు కాలంలో సోవియట్ యూనియను చాల తప్పు విధంగా ఆలోచించింది. సోవియటు యూనియనును గట్టిగా సమర్థించక పోవడం సామ్రాజ్యవాదాన్ని బలపరచడంగానే నిర్ధారించింది. (యుగోస్లావియా యొక్కమూసిన ధోరణి దీనికి చుదాహరణ) అంతేకాదు. నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో మరోవిప్లవం రావడానికి సిద్ధంగావుందనీ, అన్నదున్న "రాజీస్వభావం" గల ప్రభుత్వాలు పోతాయనీ, ఆ విప్లవాలు నిజమైన స్వాతంత్ర్యాన్నీ, సామాజికాభివృద్ధినీ తీసుకువస్తాయనీ పూహించాడు పలితంగా పరస్పరానుమానాలు ఏర్పడ్డాయి. సోవియటు విజయాలు ఆకర్షిస్తున్నా. త్వరగా అభివృద్ధిని తీసురాగల వ్యవస్థ సోషలిజమేననే ఆశవున్నా సోవియటుయూనియను కార్యకలాపాలయెక్క నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు భయాన్నే కనబరిచాయి.

అటు తర్వాత కాలంలో ఘటనల ప్రాబల్యమూ, జీవితానుభవమూతో సోవియట్ ఆలోచనలలో మార్పువచ్చింది. అనిమాలో జాతీయవాదం విజయం పొందడంలోని ప్రాముఖ్యాన్ని అర్థంచేసుకొన్నారు స్టాలిన్ మరణానంతరం జాతీయ ప్రజాతంత్ర విప్లవాలలోనూ, ప్రాముఖ్యాన్నీ, జాతీయ బూర్జువావర్గం పాత్రనూ సరిగా అర్థం చేసుకొనేటందుకు గట్టి ప్రయత్నాలు ఆరంభమైనాయి

సోషలిస్టు సహాయం

జాతీయ బూర్జువావర్గంయొక్క సామ్రాజ్యవాద వ్యతిరేక లక్షణాన్ని అర్థం చేసుకొన్నాక సోవియటు యూనియనూ ప్రపంచ కమ్యూనిస్టు వుద్యమమూ వానిలోవున్న ఆ లక్షణానికి గట్టి ప్రోద్బలం ఇవ్వడానికి పూనుకొన్నాయి. ప్రభుత్వరంగంలో విజయమైన పరిశ్రమాభివృద్ధికి కావలసిన ఆర్థిక సహాయం ఇచ్చి బయటనుంచి బయటపడడానికితోడ్పడసాగేయి నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాల కిస్తున్న ఈ ఆర్థిక సహాయమే సామ్రాజ్యవాదం యొక్క ప్రపంచ పెట్టుబడిదారీవిధానంయొక్క అసలు పునాదినే దెబ్బ తీస్తూంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అంతకంతకెక్కువ భాగాలను సామ్రాజ్యవాద గుత్త యాజమాన్యం నుంచి బయటకులాగుతూంది. సోషలిస్టుదేశాలు ఆర్థికంగానూ, సాంకేతికంగానూ, దాని వృద్ధి పొందడం చేతనే ఇది సాధ్యమయింది. ఇక్కడ మూడు వేర్వేరు అంశాల మధ్యనున్న పరస్పర సంబంధం ఎంత అవిభాజ్యమో మనకు అర్థం అవుతుంది.

ఆ మూడు అంశాలూ యిని:

1. వెనుకటి వలస దేశాలలోని జాతీయ బూర్జువావర్గం యొక్క సామ్రాజ్యవాద వ్యతిరేక లక్షణాలూ వానిని సోషలిస్టు దేశాలు గుర్తించడమూను.

2. సోవియటు యూనియనులో పడినన్ని దాడులు పడకుండా సూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు తమ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పొందించుకొనేటందుకు సహాయపడగల దశలో సోషలిస్టు దేశాలుండడం.

3 మొదటి విషయాన్ని గుర్తించి, రెండో అంశాన్ని సాధించి సోషలిస్టుదేశాలు వానికి ఆర్థిక బలం కలిగించ పూనుకోవడం మూడోది. ఈ వేళ జాతీయ విమోచనోద్యమం బ్రహ్మాండంగా సాగిపోతూందంటే కారణం ఈ మూడు అంశాల కలయికే.

మనం ఇక్కడొక చిత్రం గమనించాలి. జాతీయ బూర్జువా ఒక వర్గంగా సామ్రాజ్యవాద వ్యతిరేక లక్షణాలు కలిగి యుండడాన్ని పురస్కరించుకొనేటందుకు సోషలిస్టు దేశాలు ప్రయత్నిస్తూండడంలో ఆదేశాల జాతీయార్థిక వ్యవస్థ బలపడడానికే సాయపడుతున్నాయి. సమాజంలో ఆ వర్గానికున్న అభ్యుదయకర పాత్రను నెరవేర్చుకొనడానికి తోడ్పడుతూ వానికి నూతన జీవితాన్నిస్తున్నాయి

రెండోవేపున ప్రభుత్వ రంగంలోకి సోషలిస్టుదేశాలనుంచి సహాయం తీసుకోడానికి అంగీకరించి, జాతీయ బూర్జువా వర్గం తమ దేశ అర్థిక వ్యవస్థను సామ్రాజ్యవ